ఈనాటి
# తెలుగోడు
RNI-APTEL/25/A2739
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 02 | సోమవారం 29, సెప్టెంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati






పంటలు సాగుచేయనివారి వివరాలు సేకరణ..

సాగు వివరాలు, నష్టం అంచనా కోసమే పంట నమోదు..

గత రెండేళ్లుగా అందని పంట నష్ట పరిహారం..

ఈ ఏడాదైనా అందేనా అని ఎదురు చూస్తున్న ..నష్టపోయిన రైతన్నలు..

## రైతన్నలకు సెప్టెంబర్ 30
# ఆఖరి తేదీ
( ఏమో.. మళ్లీ అవకాశం కల్పించవచ్చు..?)

**ప్రయోజనాలు కావాలంటే తప్పనిసరి**

**తెలుగోడు .. ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రైతులకు అలర్ట్.. ఈ క్రాప్ బుకింగ్ గడువు ముగుస్తోంది. సెప్టెంబర్ 30వ తేదీ ఆఖరి తేదీ. ఈ గడువు ముగియడానికి మరికొన్ని గంటలు మాత్రమే ఉన్న నేపథ్యంలో రైతులు ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల ప్రయోజనాలు అందుకోవాలంటే ఈ క్రాప్ డేటా తప్పనిసరి అని చెప్తున్నారు.మనదేశం వ్యవసాయాధారిత దేశం. గ్రామీణ భారతంలోని ఎక్కువ భాగం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. సేద్యం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతన్నను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. రైతుల కోసం పలు సంక్షేమ పథకాలు కూడా తీసుకువచ్చాయి. పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, వాతావరణ ఆధారిత బీమా పథకం, ప్రధానమంత్రి బీమా యోజన వంటి పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించడంతో పాటుగా ఆపత్కాలంలో బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నాయి. అయితే ఇన్సూరెన్స్ వంటి పథకాల లబ్ధి పొందేందుకు రైతులు తప్పనిసరిగా తమ పంటను ఈ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేయించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఏపీలో ఈ క్రాప్ బుకింగ్ గడువు సెప్టెంబర్ 30వ తేదీతో ముగియనుంది. గడువు ముగియడానికి మరి కొన్ని గంటలు మాత్రమే సమయం ఉండటంతో రైతులు త్వరపడాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా గత రెండేళ్లుగా ఖరీఫ్ సాగులో భారీ నష్టాలు వాటిల్లినప్పటికీ రైతన్నలకు ఎటువంటి పంట నష్ట పరిహారం అధికారంలో వున్న

మిగతా 2లో

## సివిల్స్ చేయాలనుంటే
# బంపరాఫర్

సివిల్ సర్వీసెస్ చదవాలనుకునేవారికి ఉచితంగా కోసింగ్ ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం..

గతేడాది 83 మూడు మందికి ఉచిత కోచింగ్..

ఈ ఏడాది వందమందికి ఇచ్చేందుకు ప్రణాళికలు..

ఇతర పోటీ పరీక్షలకూ కోచింగ్ ఇచ్చే దిశగా చర్యలు..

ఐదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవనం నిర్మిస్తామన్న బిసి సంక్షేమ శాఖామంత్రి సవిత...



**అమరావతి, సెప్టెంబర్ 28:** సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలనుకునేవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ఆఫర్ ప్రకటించింది. వారికి ఉచితంగా సివిల్స్ కోచింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. క్రితం సంవత్సరం ఇలానే 83 మందికి సివిల్స్ కోచింగ్ ఇవ్వగా.. ఈ సంవత్సరం మరో 100 మందికి కోచింగ్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. అలానే ఇతర పోటీ పరీక్షలకు కూడా ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రకటించారు. అలానే అమరావతిలో ఐదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవనం నిర్మిస్తామని తెలిపారు.సివిల్స్ పరీక్ష ఎంత కఠినంగా ఉంటుందో.. దానికి ప్రిపేరవ్వడం కూడా అదే స్థాయిలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అయితే ప్రభుత్వాలు బడుగు,

మిగతా 2లో

## గరుడ వాహనంపై శ్రీవారి దర్శన భాగ్యం



లక్షలాదిగా హాజరైన భక్తాదులు

## ప్రజలను పీడిస్తున్న కూటమి ప్రభుత్వం




లోకేష్‌కు అడ్డు చెప్పాల్సిన చంద్రబాబు ప్రోత్సహించడం.

వైసీపీ కార్యకర్తలు, నాయకులపై రెడ్‌బుక్ పేరుతో వేదింపులు



తెలుగు తమ్ముళ్లకు
# అధినేత దిశానిర్దేశం

**ఎమ్మెల్యేలు, మంత్రులు, టీడిపి శ్రేణులతో టెలీ కాన్ఫిరెన్స్, జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు వివరించాలి.. 60వేల సభలైనా ఏర్పాటు చేయాలని సూచన..**


**అమరావతి, సెప్టెంబర్ 28:** తెలుగుదేశం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో ఆదివారం ఆంధ్రప్రదేశ్ సిఎం, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలకు చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్దఎత్తున లబ్ధి జరుగుతోందని పేర్కొన్నారు. దేశంలో ఇదొక నూతన అధ్యాయమని చెప్పుకొచ్చారు. జీఎస్టీ సంస్కరణలతో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించాలని సూచించారు. జీఎస్టీ ఉత్సవ్‌లో భాగంగా జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు సులువుగా అర్థమయ్యేలా వివరిద్దామని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలని సూచించారు .కూటమి పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలని

మిగతా 2లో

## పవన్‌కళ్యాణ్‌ని పరామర్శించిన చంద్రబాబునాయుడు




## భారత్‌ని గెలిపించిన
# తెలుగోడు తిలక్
## ఆసియాకప్ ఇండియాదే




వివరాలు.. 2లో

## గాంధీ జయంతిన ఖాదీ వస్త్రాలనే ధరిద్దాం..

మన్‌కీబాత్ 126వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలకు ప్రధానమంత్రి మోడీ పిలుపు



# రైతన్నలకు సెప్టెంబర్ 30 ఆఖరి తేదీ.. ప్రయోజనాల కోసం

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వాలు అందజేయలేదు. ప్రతి ఏడాదీ ఈ క్రాఫ్ నమోదు అయితే చేసుకుంటున్నారు గానీ నష్ట పరిహారం మాత్రం అందడం లేదని రైతన్నలు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో వేరుశనగ, మరి కొన్ని ప్రాంతాల్లో వరి అత్యధికంగా సాగవు తుంది. అతి వృష్టి, అనా వృష్టి కారణంగా రైతన్నలకు నష్టం వాటిల్లుతూనే వుంది. అయినా రైతన్నలకు నష్ట పరిహారం అందించడంలో గత వైసీపీ చివర్లో, ప్రస్తుతం అధికారంలో వున్న టీడీపీ చొరవ చూపకపోవడంతో నష్ట పరిహారా ల విషయంలో రైతన్నలకు నమ్మకం సన్న గిల్లుతోంది. మరీ ముఖ్యంగా పంట రుణాలున్న రైతుల ఖాతాల్లో నుంచి బ్యాంకుల నుంచే నేరుగా కొన్ని బీమా కంపెనీలకు పంట ఇన్సూరెన్స్ అంటూ కొంత మొత్తం కట్ అయ్యింది. పంటల్లో నష్టం వాటిల్లినప్పుడు ప్రభుత్వాలు స్పందించకపోయినా కనీసం బీమా కంపెనీల వారి నుండైనా ఏదైనా పరిహారం అందుతుందేమో అని రైతులు అనుకుంటున్నారు. కాగా మామిడి తోటలున్న రైతన్నల నుంచి ఇన్సూరెన్స్ కట్టించుకున్న బీమా కంపెనీలు పంటలో తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ రైతన్నలకు ఎటువంటి పరిహారం అందకపోవడంతో బీమా మొత్తాలను చెల్లించిన రైతన్నలు కొంత వరకూ నష్ట పోవాల్సి వచ్చింది. అదేవిధంగా ప్రస్తుతం ఖరీఫ్ సాగుచేసిన రైతన్నల ఖాతాల నుంచి బీమా మొత్తాలు ఆయా కంపెనీలకు ఖాతాదారుని ప్రమేయం లేకుండా చెల్లించబడ్డాయి. ప్రభుత్వమూ పట్టించుకోదు, బీమా కంపెనీలు ముందుకు రావని రైతన్నలు విమర్శిస్తున్నారు. పంటల సాగుకు వేల రూపాయలు ఖర్చు కావడంతో పాటు ఆరుగాల శ్రమించే రైతన్నలకు సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కూడా అందని దుస్థితి ఎదురైనప్పటికీ ఎటువంటి పరిహారాలు అందకపోవడం శోచనీయం. ప్రకృతి విపత్తుల కారణంగా పంట నష్టాలు అంచనాలు వేస్తారు గానీ నష్టపోయే రైతన్నలకు మాత్రం న్యాయం జరగదని రైతన్నలు ఉసూరు మంటున్నారు. ఏదేమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ఈ క్రాప్ డేటా తప్పనిసరి అని అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమ పంటను ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని కోరుతున్నారు. అలాగే ఈ కేవైసీ కూడా పూర్తి చేయాలని సూచిస్తున్నారు. మరోవైపు ఈ క్రాప్ బుకింగ్ కోసం వ్యవసాయ పంటలకు సంబంధించి మండల వ్యవసాయ అధికారి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. ఉద్యాన



పంటలకు అయితే హార్టికల్చర్ ఆఫీసర్ బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ భూములు, వ్యవసాయానికి అనువు కాని భూములు అయితే మండల తహసీల్దార్ పరిశీలన చేస్తారు. ఈ క్రాప్ బుకింగ్‌లో పంటల సాగు సమాచారం, రైతు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్లను నమోదు చేయాల్సి ఉంటుంది. కేవలం పంటలు సాగు చేసిన భూములు మాత్రమే కాకుండా ఈ ఏడాది పంటలు సాగుచేయని భూముల వివరలనూ సేకరిస్తున్నారు.

# సివిల్స్ చేయాలనుకుంటే....

(మొదటి పేజి (తరువాయి)



బలహీన వర్గాలు కూడా అత్యున్నత స్థాయి పరీక్షకు ప్రిపేర్ అవ్వాలనే ఉద్దేశంతో వారికి ఉచితంగా కోచింగ్ అందిస్తుంటాయి. ఈ జాబితాలో ఏపీ ప్రభుత్వం కూడా ఉంది. సివిల్స్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అవ్వాలనుకునేవారికి ఏపీలోని కూటమి ప్రభత్వం శుభవార్త చెప్పింది. సివిల్స్ ప్రిపేర్ అవ్వాలనుకునే వారికి ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు సర్కార్ ముందుకు వచ్చింది. ఈమేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రకటన చేశారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా.. త్వరలోనే రాష్ట్రంలో సివిల్స్‌కు ఫ్రీగా కోచింగ్ ఇస్తామని తెలిపారు. ఏపీ బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ సభ్యులు మంత్రి సవితను కలిపి సత్కరించారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే బీసీ అభ్యర్థులకు.. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచితంగా కోచింగ్ ఇస్తామని ప్రకటించారు. వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే బీసీ విద్యార్థులకు కూడా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ ఇస్తామని మంత్రి చెప్పారు.

# అధినేత దిశా నిర్దేశం

(మొదటి పేజి (తరువాయి)

నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు జీఎస్టీ సంస్కరణలో మేలు జరుగుతోందని తెలిపారు. టూ వీలర్, ఏసీలు, కార్లు, వంటింటి వస్తువుల ధరలు తగ్గుతాయని అన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువులకు కూడా జీఎస్టీ తగ్గిందని, రోగులు వాడే మందులపై జీఎస్టీ లేదని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఏపీ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని గుర్తుచేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ. 8 వేల కోట్ల మేర లబ్ధి జరుగుతోందని వెల్లడించారు. ఏపీకి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణలతో ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏం చేశామో వివరించామని పేర్కొన్నారు. అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. కార్యకర్తల భాగస్వామ్యంతో విశాఖపట్నంలో నిర్వహించిన యోగా డే సక్సెస్ అయిందని గుర్తుచేశారు. అలాగే జీఎస్టీ ఉత్సవ్‌ను విజయవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారని అదే వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలు మాత్రం సభకు వస్తారని, ఇదేం ద్వంద్వ వైఖరి.. ఇది డ్రామా కాదా...? అని ప్రశ్నల వర్షం కురిపించారు. టీడీపీ కార్యకర్తలైనా, నాయకులైనా ప్రజలకు ఎప్పుడూ దగ్గరగా ఉండాలని సూచించారు సీఎం చంద్రబాబు. మంచి, చెడులను ప్రజలకు వివరించాలని మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం అసమర్థ విధానాలతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల రూపంలో భారం పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టామని నొక్కిచెప్పారు. ఏపీలో అనేక సమస్యలను పరిష్కరించామని స్పష్టం చేశారు. నేడు తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో విద్యుత్ కొనుగోళ్లల్లో సుమారు రూ.1000 కోట్లు ఆదా చేశామని వివరించారు. ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై రూ.1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# పవన్‌ని పరామర్శించిన సిఎం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఉప ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లారు. కొద్ది రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న పవన్ కళ్యాణ్‌తో మాట్లాడుతూ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ప్రస్తుతం జ్వరం తీవ్రత లేదని, దగ్గు ఎడతెరిపి లేకుండా వస్తోందని తెలిపారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రివర్యులు ఆకాంక్షిం చారు. ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రవన్ కళ్యాణ్ మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడాన్ని ప్రస్తావించారు. ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామకపత్రాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించి యువతలో మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని సిఎంకు కృత్ఞతలు తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో...' కార్యక్రమంపై చర్చించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని విజయవంతంగా అమలు చేయగలిగామని, తద్వారా మహిళలకు ఆర్థికపరమైన వెసులుబాటు కలుగుతోందని సిఎం తెలిపారు. ఈ పథకం మూలంగా ఆటో డ్రైవర్లకు



ఇబ్బంది కలగకూడదనే ఆలోచనతో ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక భరోసాను కల్పించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని, 4 వ తేదీన విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. అక్టోబర్ 16వ తేదీన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయడంపై చర్చించుకున్నారు. జి.ఎస్.టి. సంస్కరణలపై అవగాహన కల్పించేందుకు చేపడుతున్న రోడ్ షో నిర్వహణ, అందుకు సంబంధించిన ప్రణాళికల ప్రస్తావన వచ్చింది.

## గాంధీ జయంతి రోజున

# ఖాదీ వస్త్రాలనే ధరిద్దాం




**న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 28 :** గాంధీ జయంతి సందర్భంగా దేశ ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులైన ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేసి, వాటినే ధరించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. తన 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక ఉద్దేశం కాదని, భారత దేశాన్ని స్వయం సమృద్ధ దేశంగా మార్చాలన్న లక్ష్యమని పేర్కొన్నారు. ఖాదీ పరిశ్రమ గత దశాబ్దంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ ప్రజలు వికసిత భారత్ కల సాకారం చేయాలని ఆయన సూచించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని.. దేశ ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులను, ముఖ్యంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేసి, ధరించాలని విజ్ఞప్తి చేశారు. స్వదేశీ ఉత్పత్తుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశ ప్రజలు ఆర్థికంగా స్వయంసమృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు.

మహాత్మా గాంధీ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల కల్గే ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారని, దీని ద్వారా భారతదేశం తన సొంత కాళ్లపై నిలబడాలని గాంధీ కలలు కన్నారని ప్రధాని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితోనే.. "వికసిత భారత్" లక్ష్యాన్ని సాధించడానికి ప్రజలు దేశీయంగా తయారైన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు.

# గరుడ వాహనంపై శ్రీవారి దర్శన భాగ్యం


**తిరుమల, సెప్టెంబర్ 28 :** శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఐదో రోజు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రోజు సాయంత్రం గరుడ వాహన సేవ ప్రారంభమైంది. మాడవీధుల గ్యాలరీల్లోకి దాదాపు రెండు లక్షల మందికి పైగా భక్తులు చేరుకున్నారు. స్వామివారి దర్శించుకుని పులకించిపోయారు. శ్రీవారి మూల విరాట్టుకు అలంకరించే లక్ష్మీహారం మకరకంఠి ఆభరణాలను ఏడాదిలో ఒక్కసారి గరుడ సేవ రోజున మాత్రమే ఉత్సవ మూర్తి అయిన శ్రీ మలయప్పస్వామి వారికి అలంకరిస్తారు. ఉదయం స్వామివారు సర్వాలంకార భూషితుడై మోహినీ అలంకారంలో శృంగార రసాది దేవతగా భక్తులకు తన్మయ పరిచారు.... తల్లిని బానిసత్వం నుంచి విడుదల చేసేందుకు వైనతేయుడు అమృత బాంధాన్ని తీసుకెళ్తాడు. మాతృమూర్తిపై అంచంచల విశ్వాసాన్ని ప్రదర్శించిన గరుత్మంతుడిని శ్రీ మహా విష్ణువు తన వాహనంగా చేసుకున్నారు. ఈనేపథ్యంలో ఈ సేవను చూసేందుకు వేలాదిగా భక్తాదులు తరలి వస్తారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా హాజరైన భక్తుల తాకిడితో తిరుపతిలోని అలిపిరి ప్రాంతం, తిరుమలలోని భక్తుల కాటేజీల ప్రాంతాలు భారీగా వాహనాలతో నిండిపోయాయి.







# ఆలయాలకు నిధులు మంజూరు



**విజయవాడ, సెప్టెంబర్ 28:** ఏపీలో ఆలయాల అభివృద్ధి మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆలయాల పునర్నిర్మాణం కోసం భారీగా నిధులు మంజూరు చేసింది. 361 ఆలయాలను అభివృద్ధి చేసేందుకు రూ.500 కోట్లు మంజూరు చేసినట్లు ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఆలయాలను అభివృద్ధి చేసేందుకు ఏపీలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. మరోవైపు విజయవాడలో దసరా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయిరాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా 361 ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ.500 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. కృష్ణా జిల్లా తోట్లవల్లూరులో ఆదివారం ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే 361 దేవాలయాల పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. ఇక తిరుమల పరకామణి విషయం గురించి శాసనమండలిలో చర్చించామన్న మంత్రి.. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# ప్రజలను పీడిస్తున్న కూటమి

## వైసీపీ నాయకులు కురసాల కన్నబాబు



**కాకినాడ, సెప్టెంబర్ 28:** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది ప్రజలను పీడించడానికే అంటూ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కురసాల కన్నబాబు ఆరోపించారు . రెడ్ బుక్ కోసం పోలీసులను ఆయుధంగా వాడుతున్నారన్నారు. కొడుకు తప్పు చేస్తే తప్పు అని చెప్పాల్సిన చంద్రబాబే ఆయనే వేధింపులను నేర్పిస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు. కాకినాడ రూరల్లో వైఎస్సార్సీపీ డిజిటల్ బుక్కు ఉత్తరాంధ్ర జిల్లాల రిజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ.. 'కూటమికి అధికారం వచ్చింది ప్రజల్ని పీడించడానికి.. పోలీసులు ఎందుకు దిగజారిపోయి పని చేస్తున్నారని సాక్షాత్తూ హైకోర్టు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. వైఎస్సార్సీపీ శ్రేణులు.. కార్యకర్తలను కాపాడుకోవడం కోసం వైఎస్ జగన్ డిజిటల్ బుక్కు ప్రవేశపెట్టారు. ఫలానా పథకం రాలేదని అడగాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. ఈ అన్యాయాలు అన్నింటినీ తప్పకుండా డిజిటల్ బుక్లో నమోదు **చేస్తాం' అని చెప్పుకొచ్చారు..**

# భారత్‌ని గెలిపించిన తెలుగోడు తిలక్

## ఆసియాకప్ ఇండియాదే..

దుబాయ్, సెప్టెంబర్ 28: ఆసియా కప్ 2025 విజేతగా టీమిండియా విజేతగా నిలిచింది. తెలుగోడు తిలక్‌వర్మ నిలకడగా రాణించి భారత్‌ని దాయాదిదేశంపై విజయం సాధించేందుకు కారకుడయ్యాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో పాకిస్తాన్పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఉత్కంఠగా సాగిన ఈ లో స్కోరింగ్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగిన పాక్.. కుల్దీప్ యాదవ్ (4-0-30-4) ధాటికి 19.1 ఓవర్లలో 146 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు సాహిబ్ జాదా ఫర్హాన్ (57), ఫకర్ జమాన్ (46) రాణించడంతో పాక్ తొలుత భారీ స్కోర్ చేసేలా కనిపించింది. 11.2 ఓవర్లలో కేవలం వికెట్ మాత్రమే కోల్పోయి 100 పరుగుల మార్కును తాకిన ఆ జట్టు.. భారత బౌలర్లు ఒక్కసారిగా లైన్లోకి రావడంతో తట్టుకోలేకపోయింది. 33 పరుగుల వ్యవధిలో ఆ జట్టు చివరి 9 వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో కుల్దీప్తో పాటు అక్షర్ పటేల్ (4-0-26-2), వరుణ్ చక్రవర్తి (4-0-30-2), బుమ్రా (3.1-0-25-2) కూడా సత్తా చాటారు. పాక్ ఇన్నింగ్స్ లో ఓపెనర్లతో పాటు వన్ డౌన్ బ్యాటర్ సైమ్ అయూబ్ (14) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. అనంతరం 147 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత్ సైతం తడబడింది. అయితే తిలక్ వర్మ (53 బంతుల్లో 69బీ 3 ఫోర్లు, 4 సిక్సర్లు) అజేయ అర్ధ శతకంతో టీమిండియాను గెలిపించాడు. సంజూ శాంసన్ (24), శివమ్ దూబే (33)



తిలకు సహకరించారు. రింకూ సింగ్ బౌండరీ బాది మ్యాచ్ను ముగించాడు. అంతకుముందు భారత్ 20 పరుగులకే అభిషేక్ శర్మ (5), శుభ్మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) వికెట్లు కోల్పోయింది. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రోఫ్ 3 వికెట్లు తీయగా.. షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్ తలో వికెట్ తీశారు. దీంతో ఉత్కంఠ భరితంగా మారిన ఈమ్యాచ్‌లో తిలక్‌వర్మ బ్యాటింగ్‌లో రాణించడంతో టోర్నీలో భారత్ పాక్ పై గెలవగలిగింది. భారత్ టీంకు క్లిష్టపరిస్థితి ఎదురయ్యే సమయంలో తిలక్‌వర్మ క్రీజ్‌పై నిలదొక్కుకోవడం దాయాదిదేశంపై గెలుపుకు మార్గం సుగమమైందని చెప్పుకోవచ్చు. ఏదేమైనా మన శత్రుదేశంగా భావించే పాకిస్తాన్‌పై భారత్ గెలవడం ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ విషయంగా పరిగణించవచ్చు.

# పిఎం ధన్‌ధాన్య కృషి యోజన

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :** తెలంగాణలోని నాలుగు జిల్లాలను ప్రతిష్టాత్మకమైన ప్రధాన్ మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి తెలంగాణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కోరినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 100 వ్యవసాయ జిల్లాలను గుర్తించింది. ఇందులో తెలంగాణ నుంచి నారాయణపేట, గద్వాల, జనగామ, నాగర్ కర్నూల్ జిల్లాలు ఎంపికయ్యాయి. ప్రధానమంత్రి ధన్%-%ధాన్య కృషి యోజనను కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో ప్రకటించింది. తక్కువ ఉత్పాదకత, ఏడాదిలో ఒకే పంట సాగు, సగటు కంటే తక్కువ రుణాల అందుబాటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ వెనుకబడిన జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన ఈ నాలుగు జిల్లాలకు రూ. 960 కోట్ల వార్షిక వ్యయంతో ఆరేళ్ల పాటు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు ఈ యోజన అనేది వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెంపు, పంటల మార్పిడి, మెరుగైన నీటిపారుదల, నిల్వ, ఉత్పత్తుల విలువ పెంచే ప్రాసెసింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా చారిత్రక మార్పు తీసుకురానుంది.

# ప్రభుత్వం దృష్టికి పుట్టపర్తి నియోజవర్గం సమస్యలు

## అసెంబ్లీ వేదికగా గళం విప్పిన పల్లె సింధూర రెడ్డి.. చిన్న వయసులో మహిళా ఎమ్మెల్యేగా రాణించిన వైనం.. ప్రజల మనిషి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరమ్మ అని కితాబు..

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28:**
ఉమ్మడి అనంత జిల్లాల పేదలకు ప్రత్యేక సేవలు అందిస్తున్న ఆర్డిటి, సత్యసాయి 100వజయంతోత్సవాలు ,జిల్లాకు పరిశ్రమలు ఏర్పాటు, జిల్లా గ్రంథాలయాల సమస్యలు, ఎస్కే యూనివర్సిటీలో రాజకీయ జోక్యంతో జరిగిన పోస్టుల నియామకాలు, వడ్డెర్ల జీవనభృతికి అడ్డంకి మారిన రాయల్టీని మినహాయింపు ఇవ్వాలని అసెంబ్లీ సమావేశాల్లో ఉమ్మడి జిల్లాల ప్రధాన సమస్యలపై గళం వినిపించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరకు ప్రజలనుంచి నీరాజనాలు అందాయి. పముఖుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. చిన్న వయస్సులో ఒకేసారి పెద్ద బాధ్యత నెత్తికెత్తుకున్న సింధూర రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీ టీడీపీ నుంచి కూటమి పార్టీల అభ్యర్థిగా బరిలో నిలిచి అఖండ మెజారిటీతో పుట్టపర్తి ఎమ్మెల్యేగా వైసీపీ అభ్యర్థి శ్రీధర్ రెడ్డిపై తొలి మహిళా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి హంగామాలు, హడావుడి ,సంబరాలు ,సందడి ఏమాత్రం ఇష్టముండవు ఈ పల్లె సింధూరమ్మకు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పుట్టపర్తి నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి నియోజవర్గ అభివృద్ధిపై ప్రత్యేకంగా తగిన గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి శాసనసభ సమావేశాల్లో అనేక ప్రజా సమస్యలు ,ఇతర ప్రధాన అంశాలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం ద్వారా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,యువ నేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు తో పాటు పలువురు సీనియర్ రాజకీయ ప్రజాప్రతినిధులు మేధావులు దృష్టిలో నిలిచిపోయి ప్రశంసలు అందుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలపైనే కాకుండా అనేక ప్రధాన అంశాలపై ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,సంబంధించిన మంత్రుల దృష్టికీ తీసుకెళ్లి సక్సస్ వేదికగా ప్రజల పక్షాన అసెంబ్లీనీ ఎంతో చక్కగా ఉపయోగించుకున్నారు. ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి ఏనాడు కూడా గంటల కొద్ది సమావేశాలు ,సుదీర్ఘ ప్రసంగాలు ,హంగామ ,ఆర్భాటాలు అసలు నచ్చదు ఈ ఎమ్మెల్యేకి. ఎంతో సూటిగా ,స్పష్టంగా సంబంధించిన సమస్యను ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపడం ఆమె గొప్ప లక్షణం. ఎంతో హుందాగా వినయంగా ఉండే తత్వం


అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఈవిడది. స్థానిక సమస్యల పరిష్కారానికి అసలు రాజీపడని ప్రజా ప్రతినిధిగా పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రజల మనిషిగా పేరుతెచ్చుకున్నారు. అందుకే ఈ ఎమ్మెల్యే పల్లె సింధూర కు ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు.ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి.సెప్టెంబర్ 18 నుంచి 27 వరకు 8 రోజులు పాటు జరిగిన శాసన సభ సమావేశాల సందర్భంగా సుమారు 6 ప్రధాన ప్రజల సమస్యలపై తొలి రోజు నుంచే అసెంబ్లీవేదికగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి గళం వినిపించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలే కాకుండా రాయలసీమ, తెలంగాణ రాష్ట్రంలోనీ మహబూబ్ నగర్, గద్వాల , వంటి ప్రాంతాల్లో పేదల కోసం నిస్వార్థంగా సేవలు అందించిన అనంతపురం ఆర్డిటి సంస్థకు తక్షణం కేంద్రప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికీ తీసుకెళ్లి ప్రత్యేకంగా అసెంబ్లీలో గట్టిగా ప్రస్తావించారు.అదే బాటలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా ఆర్డిటి సంస్థకు బాసటగా నిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడంలో బాగా సక్సస్ అయ్యారు. యావత్ ఉమ్మడి జిల్లా ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మిగతా సహచర ఎమ్మెల్యేలందరూ కలసి కట్టుగా ప్రస్తావించడం పై ప్రతి ఒక్కరు ప్రశంసించారు.

సత్యసాయి బాబా ఉత్సవాలకు మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు ఇవ్వండి.భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి ,బాబా ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కోరారు. జిల్లా గ్రంథాలయాల్లో డిజిటలైజేషన్ చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావన.రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అలాగే గ్రంథాలయాల్లో ఉన్న ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మేజర్ పంచాయతీల్లో మినీ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ప్రస్తావించారు.

సత్యసాయి జిల్లా లో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ను ప్రత్యేకంగా కోరారు. ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని పుట్టపర్తి మండలం కప్పలబండ,అమడగూరు మండలంలో మెగా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో పరిశ్రమలు ఏర్పాటుపై ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఎస్కే యూనివర్సిటీలో గతంలో జరిగిన 21 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు, రాజకీయ పార్టీల జోక్యంతో అడ్డగోలు పదోన్నతులపై ప్రభుత్వం విచారణ జరపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీ లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలాగే రాష్ట్రంలో తగ్గుతున్న డిగ్రీ అడ్మిషన్లు పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

వడ్డెర్ల జీవనభృతికి అడ్డంకిగా మారిన రాయల్టీని పూర్తిగా మినహాయించాలని అసెంబ్లీలో ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్క పట్నం చెరువు కింద ముంపుకు గురై పంటనష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని ,ఓడి చెరువు మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని, నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పలు వైద్యులను మరియు గైనకాలజిస్ట్ వైద్యులను, భర్తీ తో పాటు రైతుల సమస్యలు అన్నదాత సుఖీభవ, చుక్కల భూములు, ఫ్రీ హెూల్డ్ వంటి అంశాలపై ప్రత్యేకంగా పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని అనుకున్నప్పటికీ తగిన సమయం లేకపోవడం వల్ల ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి వాటిపై వచ్చే ప్రస్తావించే అవకాశాలున్నాయి. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన ప్రజా సమస్యలపై అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు సంబంధిత మంత్రుల దృష్టికి పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించడం లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంతో ముందంజలో నిలిచారని చెప్పవచ్చు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రజల ప్రధాన సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గం ప్రజలే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల కార్యకర్తలు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, ఎమ్మెల్యే పల్లె సింధూర కు ప్రజల నీరాజనాలే కాకుండా కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, నాయకులు,పలు ప్రజా సంఘాల నుంచి ఉద్యోగులు, రైతులు, కార్మికుల నుంచి ప్రశంసలు అందుకున్నారు.


లనిత్యావసరాలు అందిస్తున్న నిత్యసురభి ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్. నిర్మలమురళి


## ఆటో డ్రైవర్ కుటుంబానికి నిత్యసురభి సహాయం

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. నగర శివారులో ఉంటున్న ఆటో డ్రైవర్ శివ అనారోగ్య పరిస్థితి వల్ల వెన్నెముక ఆపరేషన్ జరిగి ఇంటికే పరిమితమయ్యాడు. అతని భార్య ఈశ్వరి ప్రస్తుతం గర్భవతి. గత 14 సంవత్సరములుగా వాళ్లకు పిల్లలు లేరు. ఇలాంటి పరిస్థితుల్లో వ పుట్టినిల్లును ఆశ్రయించారన్నారు. ట్రస్టు సభ్యులు కమలాకర్ , శ్రీమతి భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె చిరంజీవి తేజస్వి పుట్టినరోజును పురస్కరించుకొని రెండు నెలలకు సరిపడా 33 రకాల నిత్యవసరాలు, బియ్యం ప్యాకెట్ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే శివ అనారోగ్యానికి గురికావడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారి కుటుంబానికి సహాయం అందించినందుకు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కవీన్ ఆదిత్య, ఎర్రి స్వామి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయంగా స్థలాన్ని ఆక్రమించుకున్నారు

*బాధితులు సిఎస్. రజియా, సిఎస్. దాదా ఖలందర్..*

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 28:**
అన్యాయంగా తమ స్థలాన్ని ఆక్రమించుకున్నారని, కోర్టులో ఉన్న స్థలాన్ని విక్రయించాలని చూస్తున్నారని బాధితులు సిఎస్. రజియా, సిఎస్. దాదా ఖలందర్ అన్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం నగరంలోని అశోక్ నగర్ సర్వే నెంబర్ 2134లో ప్లాట్ నెంబర్ 22, ఇంటి నెంబర్ 12 -1- 350లో తమ తాత సిఎస్. ఫక్రుద్దీన్, సిఎస్. మస్తాన్ బి దంపతులకు నలుగురు కుమారులని, వీరికి చెందిన 5.64 సెంట్ల స్థలం ఉందని తెలిపారు. అందులో ముగ్గురు కలసి తాము ఊరిలో లేని సమయంలో అవ్వకు విషయం చెప్పకుండా, మాకు తెలియకుండా స్థలాన్ని, ముగ్గురు కలసి వారి పేర రిజిస్టర్ చేయించుకున్నారని తెలిపారు. దీంతో తాము 2021లో కోర్టును ఆశ్రయించామన్నారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందన్నారు.. అయితే తమ చిన్నాన్నలు మోసం చేసి 2022 డిసెంబర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొన్న స్థలంలో 1.88 సెంట్లను రాయచూరు బాబాకు విక్రయించారన్నారు.



కోర్టులో ఉన్నదని తెలిసి రాయచూరు బాబా ఆ ఇంటిని కొనడమే కాకుండా, ఇప్పుడు అక్కడ ఇంటిని నిర్మించాలని చూస్తున్నారన్నారు. కొత్త నిర్మాణాలు చేపట్టాలని చూస్తున్నారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదని ఖలందర్ తెలిపారు. ఈ సమస్యపై తాము జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందనీ, దయచేసి అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.


గడియాల ఆదినారాయణ యాదవ్

## బిసీలకు యాడికి మండల టిడిపి కన్వీనర్ పదవి!

*30 ఏళ్ల తర్వాతైనా ముచ్చట తీరేనా..*

**యాడికి, సెప్టెంబరు 28 :**
యాడికి మండలంలోని తెలుగు దేశం పార్టీకి స్థిరమైన సాంప్రదాయ ఓటు బ్యాంకు ఉండటం, అందులో బీసీ సామాజిక వర్గాల ప్రాధాన్యత బలంగా ఉండటం కాదనలేని వాస్తవం. ప్రత్యేకంగా బీసీల పార్టీ అని చెప్పుకునే తెలుగు దేశానికి ఇప్పటి వరకు బీసీ నాయకులు ఎవరూ మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టలేదు. దాదాపు 33 ఏళ్లుగా యాడికి మండలంలో కమ్మ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వెంకట్రామయ్య. నారాయణరెడ్డి. విజయ్ నాయుడు. రామచంద్ర రెడ్డి. చిన్న వెంకటనాయుడు. గుత్తి నాగముని రెడ్డి. కేశవ చౌదరి. అనిల్ కుమార్. రుద్రమ నాయుడు వారే సారథ్యం వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం కార్యకర్తల అభిప్రాయ సేకరణ ద్వారా పార్టీ మండల కన్వీనరును ఎంపిక చేస్తుండగా, బీసీ సామాజిక వర్గానికి చెందిన దడియాల ఆదినారాయణకు మెజారిటీ కార్యకర్తల ఆదరణ లభించినట్లు ఆ పార్టీ శ్రేణుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2010 నుంచి పార్టీని అంటిపెట్టుకున్న దడియాల ఆదినారా యణ యాదవ సామాజిక వర్గానికి చెందినవారు కాగా, ఒకసారి ఎంపీటీసీ సభ్యులుగా కూడా ఎన్నికయ్యారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన దడియాల ఆదినారాయణను కన్వీనరుగా ఎంపిక చేస్తుండటం పట్ల సర్వత్రా సదా భిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 9 మంది తెదేపా మండల కన్వీనర్లుగా వ్యవహరించగా రూపునేని వెంకట్రామయ్య ఒక్కరే మండల కేంద్రానికి చెందిన వారు కావడం గమనార్హం. ప్రస్తుతం మరో సారీ మండల కేంద్రానికి చెందిన ఆదినారాయణ యాదవ్ బాధ్యతలు చేపట్టే అవకాశం రావడం, పత్యర్థి పార్టీ మండల కన్వీనరు కూడా బీసీ సామాజిక వర్గానికి చెంది నవారు కావడంతో సమీకరణలన్నీ చక్కగా కుదిరాయని స్థానికులు భావిస్తున్నారు. అయితే పార్టీ పెద్దల నిర్ణయం ఏ విధంగా ఉందనేది వేచి చూడాల్సిందే.

# చండిక అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

**యాడికి, సెప్టెంబర్ 28 :**
శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా యాడికి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం, మెయిన్ బజార్‌లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, సంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయం, కోనరోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశ్యవీధిలో ఉన్న అమ్మవారిశాల లో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ చండిక దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం నుండే అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాతకాలపు పూజ శ్రీ మహాగణపతి పూజ. దేవి అభిషేకం. రుద్రాభిషేకం. దీక్ష హెూమం. దుర్గా, హెూమం. నవగ్రహ జపాలు, సుందరకాండ పారాయణం. శ్రీ వాసవి దేవి సహస్ర కుంకుమార్చన, మహా మంగళహారతి, దీర్ఘ ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి కి పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో ప్రత్యేక రంగురంగు పూలతో అలంకరించి పదోషకాల పూజ శ్రీ చండికాదేవి అష్టోత్తర శతనామ కుంకుమార్చన, అమ్మవారు పల్లకి సేవ. వేద పరణం. విశేష హారతులు. మహా మంగళ హారతి. దీర్ఘ ప్రసాదములు పంపిణీ చేశారు. అయితే భక్తులు భారీ సంఖ్యలోచేరి అమ్మవారిని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. అమ్మవారికి గంగవరం కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమం నిర్వహించారు చిన్నారుల తో పారాయణం.వేషధారలతో పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.


అమ్మవారిశాలలో ఎచండికాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు


చండీ అలంకారానికి పట్టుచీర అందిస్తున్న దృశ్యం.


చిన్నారుల వేషధారణ


లియో క్లబ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు

**యాడికి, సెప్టెంబర్ 28 :**
షాహిద్ సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా లియోక్లబ్ ఆఫ్ యాడికి యువకులు, స్థానిక యువతీ యువకుల సమక్షంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 23 సంవత్సరాల వయస్సులో భారత స్వతంత్ర సంగ్రామంలో ఉరికొయ్యను ముద్దాడిన అమర వీరుడని కొనియాడారు.. చిన్న తనంలోనే మొక్కలని నాటుతూ తుపాకులు నాటుతున్నానని తండ్రికి చెప్పాడని, 13 ఏళ్ళ ప్రాయాంలోనే స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని దేశ భక్తి ని చూపారని, లాలా లజపతిరాయ్ హత్య అనంతరం ఆయన రక్తం మరిగి పోలీస్ అధికారి స్కాట్‌ను కాల్చబోయి సాండర్స్ ను కాల్చి తన శైలి ని బ్రిటిష్ వారికీ తెలియజేసి ఉరికంభాన్ని ముద్దాడాడని, తను చిందించిన రక్తం యువ భారత్ ను మేల్కొల్పాలని ఆయన ప్రాణం వదిలే సమయం లో "ఇంక్విలాబ్ జిందాబాద్ " అంటూనే తుది శ్వాస విడిచారు అని, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ధైర్యంగా అన్ని రంగాల్లో రాణించి నవ భారత్ నిర్మాణంలో పాల్గొనాలని లియో క్లబ్ సభ్యులు విశ్వం, అమర్, శేఖర్, కార్తీక్, శ్రీనివాస్ ఆచారి పేర్కొన్నారు.


## అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

**యాడికి, సెప్టెంబర్ 28 :**
యాడికి మండలంలో అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా ఆ కుటుంబానికి భరోసాగా వైకాపా డిజిటల్ బుక్ ను ఆదివారం లాంఛనంగా ఏర్పాటు చేసింది. యాడికి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తల సమక్షంలో తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు ఈ డిజిటల్ బుక్ ఆవిష్కరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకటరామరెడ్డి మండల కన్వీనర్ సంజీవరాయుడు ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి మండల జాయింట్ సెక్రెటరీ రామాంజనేయులు రామకృష్ణారెడ్డి కొండారెడ్డి రంగస్వామి మోపిరెడ్డి నాగార్జున రామకృష్ణ ప్రసాద్ రెడ్డి నారాయణరెడ్డి సాంబశివుడు లక్ష్మారెడ్డి భాస్కర్ రెడ్డి తలారి శివయ్య వేలూరు జగదీశ్వర్ నాయుడు హరీష్ రెడ్డి చౌడయ్య గోవిందు తదితరులు పాల్గొన్నారు.


డిజిటల్ బుక్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

# శ్రీ భవానిదేవి అలంకరణలో పెద్దమ్మ తల్లి

**యాడికి, సెప్టెంబర్ 28 :**
శరన్నవరాత్రులను పురస్కరించుకొని యాడికి మండలం కేంద్రం లోని మైన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాల్లో అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాడికి మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు శ్రీ భవాని దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం అమ్మవారి ఆలయంలో హెూమం.దేవి అభిషేకం, రుద్రాభిషేకం. సుందరకాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ, శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకి సేవ, వేద పారాయణం, స్వస్తి వచనం, విశేష హారతులు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. యాడికి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పెద్దమ్మ ఆలయ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.యాడికి లోని సొంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. కోన రోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. అంబా భవాని ఆలయంలో ఆయా అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.


భవానీ దేవి అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చిన పెద్దమ్మ తల్లి


పెద్దమ్మ తల్లి ఆలయంలో హెూమం నిర్వహిస్తున్న దృశ్యం


లియో క్లబ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

# చెత్త శుద్ధి ఏదీ!

## అలంకారప్రాయంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు..

**బత్తలపల్లి, సెప్టెంబర్ 28 :**
చెత్త శుద్ధిపై మండల అధికారులకు చిత్త శుద్ధి కనిపించడం లేదు. మేజర్ పంచాయతీలకు డంపింగ్ యార్డు లేకపోవడంతో జీవ వైవిధ్యానికి నిలయమైన చెరువును చెత్తకుప్పలుగా, చెత్త కేంద్రాలుగా మారుతున్నాయి. గ్రామంలో ప్రధాన సమస్య, టన్నుల కొద్దీ సేకరించిన చెత్తను యదేచ్చంగా ఊరి బయట చెరువులో వేస్తున్నారు.మండల పరిధిలోని గ్రామాల పరిస్థితి ఇదే. చెత్త కంపు కొడుతూనే వున్నాయి. ప్రస్తుతం పంచాయతీలకు చెత్త సమస్య అధికంగా వుంది ప్రతి గ్రామంలో సుమారు రోజుకు టన్నులకొద్ది చెత్త చేరుతోంది. ఈ చెత్తను బళ్లపై ఊరి చివర చెరువు లో వదిలేస్తున్నారు. గ్రామాల్లో చెత్త డంపింగ్ అనేది ప్రధాన సమస్యగా వుంది. మిగిలిన చెత్తంతా రోడ్లపైన, చెరువు లోన వేయక తప్పని పరిస్థితి. పూర్వం గ్రామాల్లో చెత్త అంటే పశు సంబంధ మైన గడ్డి, పేడ కాగితాలు, కాయగూరలు వంటి వ్యర్థాలు మాత్రం వుండేవి. వీటిని పెంట కుప్పలుగా వుంచి పంటలకు ఎరువులుగా తరలించే వారు. దీనివలన చెత్త సమస్య పరిష్కారంతో పాటూ చేలకు ఉచిత ఎరువు లభించేది. ప్రస్తుతం గ్రామీణ చెత్తలోనూ పాలిథిన్, ప్లాస్టిక్ ఎక్కువభాగంలో వుంటున్నాయి. ఈ చెత్తను చేలల్లో ఎరువుగా వేయలేని పరిస్థితి వుంది. గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త అమలు ఎప్పుడో అటకెక్కేసింది. తప్పని పరిస్థితిలో చెత్తను ఊరి బయటికే తరలిస్తున్నారు. గృహాల నుంచి రోజువారీ విడుదలయ్యే చెత్తను ఆ కేంద్రాలకు తరలించేందుకు ప్రభుత్వం పంచాయతీలకు రిక్షా లను అందజేసింది. చెత్తను వేసేందుకు ప్రతి ఇంటికి రెండుచొప్పున డబ్బాలు పంపిణీ చేసింది. అవన్నీ అటకెక్కేశాయి. గ్రామాల్లో చెత్తను నివారించడానికి ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. చెత్త సేకరించేందుకు పంచాయతీలకు కేటాయించిన రిక్షాలు తుప్పు పడుతున్నాయి. పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో చెత్తసంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో రోజువారీ విడుదలయ్యే చెత్తను సేకరించి ఆ కేంద్రాలకు తరలించాలన్నది లక్ష్యం. కొంత కాలంగా గ్రామాల్లో రోడ్ల వెంట, చెత్త సంపద తయారీ కేంద్రాల వద్ద చెత్త కుప్పలుకుప్పలుగా పేరుకుపోయింది. గ్రామాల్లో ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన చెత్తసంపద తయారీ కేంద్రాల్లో ఒక్క కేంద్రం నుంచి ఎరువు తయారు చేసిన దాఖలాలు లేవు.


రోడ్డు పక్కన నిల్వ ఉన్న చెత్తాచెదారం


చెరువులో కుప్పలు కుప్పలుగా చెత్త వేసిన దృశ్యం


పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

## పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డికి సన్మానం

### ఎంపీడీవో శ్రీనివాస్ ..

**నల్లమాడ, సెప్టెంబర్ 28:**
నల్లమాడ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన జి. శ్రీనివాస్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని అనంతపురంలోని ఆమె నివాసంలో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎమ్మెల్యే తో పాటు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎంపీడీవోకు ఎమ్మెల్యే హితువు పలికారు. ఏవైనా అవసరాలపై కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోకుండా వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆమె సూచించారు. మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో విధులు నిర్వహించే సచివాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని ఎమ్మెల్యే ఎంపీడీవోకు తెలిపారు.

## కాశీ అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ వీరభద్ర స్వామి

**అగళి, సెప్టెంబర్ 28 :**
మండలం పరిధిలోని మధూడి గ్రామంలో కొలువైన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి . శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం 7వ రోజు శ్రీ వీరభద్ర స్వామి కాశి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయ నుండి అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ వీరభద్ర స్వామి మూల విరాట్ కు పంచామృత తదితర అభిషేకాదులు నిర్వహించి వస్త్ర ఆభరణాలు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి నిత్య పూజ అనంతరం విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చన,పూజలు చేశారు. నవరాత్రులలో భాగంగా ప్రతిరోజు వివిధ అలంకరణలో దర్శనమిస్తున్న స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకునేందుకు అధిక సంఖ్యలో నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. ఆలయ మండలి వారిచే వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేస్తున్నారు.


కాశీ అలంకరణలో వీరభద్ర స్వామి

# గొర్రెల మందపైకి దూసుకెళ్లిన కారు

### 13 జీవాలు మృతి.. 12 జీవాలు తీవ్ర గాయాలు..

**బత్తలపల్లి, సెప్టెంబర్ 28:**
జీవితానికి ఆధారం నిమిషాల వ్యవధిలో రోడ్డుపాలైంది. బత్తలపల్లి మండలం గంటాపురం క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గొర్రెలకాపరి భూమే అప్పస్వామి జీవితాన్ని అంధకారంలోకి నెట్టింది.అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం రోడ్డు దాటుతున్న గొర్రెల మందపైకి వేగంగా వచ్చిన ఓ కారు దూసుకుపోవడంతో 13 జీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 12 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి.గంటాపురం గ్రామానికి చెందిన భూమే అప్పస్వామి తన గొర్రెల మందను మేపుల అనంతరం ఇంటికి తీసుకెళ్తున్న క్రమంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గంటాపురం క్రాస్ వద్ద జాతీయ రహదారి దాటుతుండగా, అనంతపురం వైపు నుంచి కదిరి వైపు అతి వేగంగా వెళ్తున్న కారు జీవాలపైకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ తన వాహనాన్ని ఆపకుండా వేగంగా వెళ్లిపోయాడు. అయితే, ప్రమాద స్థలంలో కారు నంబర్ ప్లేట్ పడిపోయినట్లు గమనించినట్లు గొర్రెల కాపరి తెలిపారు.ఆరు నెలల క్రితమే రైతుల వద్ద రూ.4 లక్షల అప్పు చేసి ఈ జీవాలను కొనుగోలు చేసినట్లు కాపరి అప్పస్వామి కన్నీటిపర్యంతమయ్యారు. రోడ్డు ప్రమాదంలో అప్పు చేసి కొన్న జీవాలు మృత్యువాత పడడంతో ఆయన దుఃఖసాగరంలో మునిగిపోయారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను ఆరా తీశారు. కేసు నమోదు చేసుకుని, కారు నంబరు ఆధారంగా దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



ప్రమాదంలో మృత్యువాత పడ్డ గొర్రెలు




## సేవ్ ఆర్డిటి ఉద్యమానికి సిపిఐ మద్దతు

### నేడు బత్తలపల్లి హాస్పిటల్‌ను సందర్శించనున్న సిపిఐ కీలక నేతలు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 28 :**
గ్రామీణ ప్రాంతాల్లో విశేష సేవలు అందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ( ఆర్డిటి ) సేవలు కొనసాగించాలని, ఇందుకోసం సంస్థకు సంబంధించిన ఎఫ్సిఆర్ఏ నిధులను తక్షణమే పునరుద్ధరించాలని సీపీఐ నాయకులు, డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య విలేకరుతో మాట్లాడుతూ ఆర్డిటి సేవలు కొనసాగించాలి ఎఫ్ సి ఆర్ ఏ నిధులు పునరుద్ధరించాలని ఈ డిమాండ్‌కు సంఘీభావం తెలుపుతూ నేడు బత్తలపల్లి లోని ఆర్డిటి హాస్పిటల్ ను సందర్శించనున్నట్లు వారు తెలిపారు.సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆర్డిటి సంస్థను సందర్శిస్తారు. ఆయనతో పాటు శ్రీ సత్య సాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి మీసాల వేమయ్య యాదవ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుకు మధు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య తదితరులు కూడా హాజరు కానున్నట్లు తెలిపారు .

# మహేశ్వరి, మహాచండీ రూపాల్లో దుర్గమ్మ దర్శనం

**బత్తలపల్లి, సెప్టెంబర్ 28:**
దసరా మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజైన ఆదివారం రోజున, దుర్గామాత బత్తలపల్లి భక్తులకు మహేశ్వరి, మహాచండిదేవి అలంకరణలలో దర్శనమిచ్చారు.మండల కేంద్రంలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంతో పాటు, ధర్మవరం ప్రధాన రహదారి ప్రక్కన కొలువుదీరిన దుర్గామాత వేరువేరు అలంకరణలలో భక్తులను ఆకట్టుకున్నారు. వేదపండితులు మంజునాథశర్మ అమ్మవారిని మహేశ్వరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం, సాయంకాలం వేళల్లో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించి, అమ్మవారి అలంకరణకు పూజా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.
దసరా ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా అమ్మవారి దేవాలయాలు విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. ముఖ్యంగా బత్తలపల్లి కూడలి నుండి అమ్మవారి మండపం వరకు విద్యుత్ దీపకాంతులు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు.


మహేశ్వరి రూపంలో అమ్మవారు. మహాచండీ అలంకరణలో అమ్మవారు



గుర్రం జాషువా, భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తున్న యూటీఫ్ నాయకులు

## ఘనంగా గుర్రం జాషువా, భగత్ సింగ్ జయంతి

**రొళ్ల, సెప్టెంబర్ 28 :**
మడకశిర పట్టణం 4 వ వార్డ్ లోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో యూటీఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి ఎన్ మాలింగప్ప,వై.జోగప్ప ఆధ్వర్యంలో ఆదివారం గుర్రం జాషువా, భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా యూటీఫ్ గౌరవ అధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ జాషువా అణగారిన వర్గాలలో పుట్టి ఎన్నో అవమానాలను, చీత్కారాలను ఎదుర్కొని “గబ్బిలం” వంటి ఖండకావ్యం ద్వారా దళితుల హృదయ ఆవేదనను అద్భుతంగా ఆవిష్కరించడమే కాకుండా తనదైన శైలిలో ఫిరదౌసి, కాందిశీకుడు, ముంతాజ్ మహల్ వంటి కావ్యాల ద్వారా సమాజంలోని సామాజిక రుగ్మతలైన కుల వివక్షత, మతతత్వం, మహిళల హక్కుల అణిచివేత, కార్మిక కర్షక వర్గ దోపిడీ వంటి దాష్టికాలపై తుది శ్వాస వరకు కలం చే దాడి చేసిన గొప్ప సమత, మానవతావాది. కవి కోకిల, కవి విశారద, నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత గుర్రం జాషువాన్నారు.అలాగే భగత్ సింగ్ నర నరాల్లో దేశభక్తిని ,అణువణువునా స్వాతంత్రం సాధించాలని తపన, పట్టు విడవని పోరాట పటిమ, పోరాటం అంటే ఇలాగే చేయాలని భారతీయులలో స్ఫూర్తి నింపిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల అధ్యక్షుడు టీ. మూడ్ల గిరియప్ప, కదురన్న, దేవరాజు ఈశ్వర్, రామాంజప్ప, సూర్య ప్రకాష్, నంజప్ప పాల్గొన్నారు.



## ఘనంగా జైన చరణ్ జన్మదిన వేడుకలు

**అమరాపురం సెప్టెంబర్ 28**
వైఎస్ఆర్ సీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ కూతురు జైనచరణ్ వేడుకలు ఘనంగా కర్ణాటక బెంగళూరులో జైన సేవా ట్రస్టు లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభిమానులు కేక్ కట్ చేసి చరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆశ్రమం లో ఉన్న వృద్ధులకు విందు భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో జగన్మోహనరెడ్డి అధిమానులు పాల్గొన్నారు


శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి గోదాదేవి అలంకరణ

## ఘనంగా శరన్నవరాత్రోత్సవాలు

### వెంకటేశ్వర స్వామికి గోదాదేవి అలంకరణ వాసవి కన్యకా పరమేశ్వరికి మోహిని అలంకరణ

**అమరాపురం సెప్టెంబర్ 28:**
అమరాపురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం లో శ్రీ గోదాదేవి అలంకరణ అర్చకులు శ్రీనిధి భట్టర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి మోహిని దేవి అలంకరణ అర్చకులు హరీష్ భట్టర్ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం వైభవంగా జరిగాయి వచ్చిన భక్తులకు మహా మంగళ హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమేలు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.


కన్యకా పరమేశ్వరి దేవికి గోదాదేవి అలంకరణ

# ముఖ్యమంత్రి దృష్టికి మామిడి రైతుల సమస్యలు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి..

**రొళ్ల, ఆగళి, సెప్టెంబర్ 28 :**
మామిడి రైతుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ సమావేశం ఆదివారం తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పాల్గొన్నారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల నుండి ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మామిడి పంటను రైతులకు కిలోకు 4 రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, 8 రూపాయల కంపెనీలు చెల్లించాలి అని మొత్తం కిలోకి రూపాయలు 12 చొప్పున కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం కంపెనీలు రైతులకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కంపెనీలు రైతులకు రావలసిన డబ్బులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో యూరియా సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం తగినంత సరఫరా చేయడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.కేంద్ర పథకాలు రైతులకు సమగ్రంగా చేరేలా చేయడం కోసం బీజేపీ కార్యకర్తలు గ్రామస్థాయి వరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాయలసీమలో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు పి. సురేందర్ రెడ్డి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఇంచార్జ్, ఎస్ చంద్రశేఖర్ చింతా శరత్ కుమార్ రెడ్డి కిరణ్ కుమార్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అనిత రాయలసీమ జిల్లాల జిల్లా అధ్యక్షులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి


రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామిని సన్మానిస్తున్న కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్. పాల్గొన్న నాయకులు, రైతులు



## శాకాంబరీ దేవిగా గంగా భవాని

**ఆదోని, సెప్టెంబర్ 28:**
ఆదోనిలో వెలసిన శ్రీ గంగా భవాని దేవాలయం గంగమ్మ దేవిని కాయగూరలతో శాకాంబరీ దేవిగా ఆదివారం అలంకరించారు. ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావు, ఆధ్వర్యంలో ఉదయం పంచామృతాభిషేకం, ఆకు పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. సాయంత్రం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరీ అలంకరించడంతో అమ్మవారు శాకంబరీ దేవిగా దర్శనం ఇచ్చారు.
రాత్రి సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుమార్చన అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది . అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు





మున్సిపల్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ఆదోని, సెప్టెంబర్ 28:**
ఆదోనిలో మున్సిపల్ మైదానంలో ఏర్పాటుచేసిన శక్తి మాత విగ్రహం లో విద్యుత్ దీపాలతో అలంకరించారు. శక్తిమాతను కళ రాత్రి రూపంలో అలంకరించడం జరిగింది. అమ్మవారిని దర్శించడానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి



శక్తిమాతను అలంకరించిన దృశ్యం

# భగత్ సింగ్ ఆశయాల సాధనకు ఉద్యమిస్తాం

## డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 28 :**
భగత్ సింగ్ ఆశయాల సాధనకు ఉద్యమిస్తామని కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవదాసు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విల్సన్ స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే ఉరి కొయ్యను ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం పోరాడుతామన్నారు. దేశం గర్వించదగ్గ యోధుడు షాహిద్ భగత్ సింగ్ అని, నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ లోని బాంగా గ్రామంలో జన్మించాడన్నారు. ఆయన అనునిత్యం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పరితపించేవాడని, మత సామరస్యానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చేవారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో విభజన హామీల సాధన కోసం ఉద్యోగ, ఉపాధి కోసం యువత పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖలలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను మరిచిందని, ఏపీకి కుచ్చు టోపి పెట్టిందన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీసి హక్కుకు సాధించడంలో పూర్తిగా విఫలమయిందన్నారు. ఏపీ అంటే కేవలం అమరావతి, పోలవరం కాదని వెనుకబడిన రాయలసీమలో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభానికి చర్యలు చేపట్టాలని



మాట్లాడుతున్న కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవదాసు

తెలిపారు. ఉక్కు పరిశ్రమ శిలాఫలకాల కార్యక్రమం అవుతుంది తప్ప పునర్నిర్మాణానికి ఎక్కడ చర్యలు చేపట్టడం లేదని, ప్రభుత్వాలు మారుతున్న ఉక్కు పరిశ్రమ ముందుకు సాగలేదని అన్నారు. ఉక్కు పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని, ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలసలు పోవడం తగ్గుతుందన్నారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని హెచ్చరించారు. కడప నగరంలో స్వాతంత్ర పోరాట యోధుడు, యువతకు స్ఫూర్తి ప్రధాత అయిన షాహిద్ భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్యాణ్, మేషేక్, రాజు, చిన్న, దినాకర్, ప్రసాద్, రాజు, దావీద్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం. భగత్ సింగ్ చిత్రపటంతో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు.

# స్మార్ట్ కార్డులతో రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 28 :**
రేషన్ పంపిణీలో జరుగుతున్న అక్రమాలకు స్మార్ట్ కార్డులతో అడ్డుకట్ట వేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు స్మార్ట్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారని టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, టీడీపీ నాయకులు బీపీ ఈరన్న స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడిలో వీఆర్వో కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముక్కన్న, హనుమాపురం గ్రామంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో బీపీ ఈరన్న చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్మార్ట్ కార్డుల పంపిణీ ద్వారా కృషి చేస్తున్నారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల 26 నుంచి నెలాఖరి వరకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత కోసం స్మార్ట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. కార్డుదారులందరూ స్మార్ట్ కార్డులను పొంది కూటమి ప్రభుత్వం అందజేసే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హనుమాపురం గ్రామంలో స్మార్ట్ కార్డులే పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు బీపీ ఈరన్న



జాలవాడి గ్రామంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న



గుర్రం జాషువా జయంతిలో మాట్లాడుతున్న బిజెపి నేతలు

## ఘనంగా గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 28:**
ఎమ్మిగనూరు పట్టణంలోని హెచ్‌బిఎస్ కాలనీలో ఉన్న బిజెపి కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముఖ్య అతిథులుగా హజరైన కర్నూలు బిజెపి ఉపాధ్యక్షులు, ఆలూరు నియోజకవర్గ ఇంచారి వెంకట రమణ జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బిజెపి అధ్యక్షులు రాజశేఖర్ స్వామి మాట్లాడుతూ గుర్రం జాషువా మహొన్నతమైన కవి అని కొనియాడారు గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ జాషువా బాల్యంలో ఎన్నో కష్టాలు అనుభవించి గొప్ప సంకల్పంతో ఆధునిక కవిగా ఎదిగారన్నారు. పద్మవిభూషణ్ అవార్డు ప్రభుత్వం అందించిందన్నారు. అనంతరం వెంకటరాముడు ప్రసంగిస్తూ గుర్రం జాషువా జీవిత చరిత్రను వివరించారు. సీనియర్ నాయకులు లలిత్ జైన్, జిల్లా కార్యదర్శి దయాసాగర్ , జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బిఎల్ నారాయణ, బిజెపి నాయకులు జగ్గపురం ఈరన్న, ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు జట్టప్ప, మాజీ సర్పంచ్ రామన్న గౌడు, కౌన్సిలర్ శిల్పి భాస్కర్, 19వ వార్డు ఇన్చార్జ్ రామ్‌చరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత గోపాల్, 29వ వార్డు ఇన్చార్జ్ ఆచారి,32 వార్డు ఇన్చార్జ్ బజారి, 17వ వార్డ్ ఇంచార్జ్ రమేష్, బిజెపి నాయకులు కె.శివ, నాగలదిన్నె బిజెపి నాయకులు భీమేష్, కమ్మరి శ్రీనివాసులు, చాకలి హనుమన్న, తలమారి నాగరాజు, సోషల్ మీడియ దండు వీరేష్ పాల్గొన్నారు.



గుర్రం జాషువా జయంతిలో పాల్గొన్న బిజెపి నేతలు

## జమ్మి మహంకాళి మాతను దర్శించుకున్న భక్తులు

**ఆదోని, సెప్టెంబర్ 28:**
ఆదోనిలో మున్సిపల్ మైదానంలో ఉన్న జమ్మి చెట్టు, మహంకాళి మాతను పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు పూజలు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



ఉత్సవాలలో తిలకించటానికి వచ్చిన భక్తులు

# టీడీపీ బలోపేతానికి సైనికుల్లా పని చేస్తాం

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 28:**
పెద్దకడబూరు మండలంలో టీడీపీ బలోపేతానికి సైనికుల్లా పని చేస్తామని టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు ఆదివారం మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డిని మాధవరంలో ఆయన స్వగృహం నందు కలిసి హామీ ఇచ్చారు. ముందుగా కొత్తగా ఎంపికైన పెద్దకడబూరు టీడీపీ మండల కమిటీ మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి, సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డిలకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, టీడీపీ మండల కార్యదర్శి పూజారి ఈరన్న, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కంబదహాళ్ మునెప్ప, టీడీపీ మండల కార్యదర్శులు శాంతయ్య, సర్దార్ బాషా, పూజారి ఈరన్న, టీడీపీ మండల కోశాధికారి కొత్తూరు తిక్కయ్యలను టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి ప్రత్యేకంగా శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. మండల కమిటీలో యువతకు పెద్దపీట వేసిన సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ



టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డిని సన్మానించిన పెద్దకడబూరు టీడీపీ మండల కమిటీ

కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, చిన్నతుంబళం గ్రామ సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ మండల మాజీ అధ్యక్షులు గవిగట్టు ఈరన్న, నాయకులు ఎన్. హనుమంతరెడ్డి, తలారి అంజీ, టీడీపీ యువనేత రాకేష్ రెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.



టీడీపీ మండల అధ్యక్షులు మల్లికార్జునకు స్వీట్ తినిపిస్తున్న టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి. పెద్దకడబూరు టీడీపీ మండల కమిటీని సన్మానించిన దృశ్యం

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటకు నష్ట పరిహారం ఇవ్వాలి

## రైతులు డిమాండ్ ..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 28 :**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు సాగు చేసిన పత్తి పంట పూర్తిగా దెబ్బతిని పోయింది. దీంతో పత్తి రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి వర్షం సకాలంలో కురవడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. ఎకరానికి 50 వేల వరకు పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగు చేసిన రైతున్నలకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు శాపంగా మారింది. భారీ వర్షాలకు తడి ఎక్కువై పత్తి పంట పూర్తిగా దెబ్బతిని పోయింది. పీకలబెట్ట గ్రామ శివారుల్లో రైతులు సాగు చేసిన పత్తి పొలంలో ఒక్క పత్తి ఇడి తీయ్యకుండానే తెగులు సోకి పూర్తిగా దెబ్బతిని పోయిందని రైతులు ఆదివారం వాపోయారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటపై సర్వే చేసి పంట నష్ట పరిహారం నిమిత్తం నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపాలని పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం పత్తి రైతులకు పంట నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు.



వర్షాలకు తెగులు సోకి దెబ్బతిన్న పత్తి పంట



ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు తెగులు సోకి దెబ్బతిన్న పత్తి పొలాలు

## గాయత్రీ దేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

**నందలూరు, సెప్టెంబర్ 28:**
మండలంలోని నాగిరెడ్డిపల్లె అమ్మవారి శాలలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వరోజు ఆదివారం గాయత్రీ దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు.



ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం, నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు దసరా ఉత్సవంలో పోలీసుల నిరంతర నిఘా

### సిసి కెమెరాలు, డ్రోన్‌లతో బందోబస్తు, పర్య వేక్షణ .. ఎగ్జిబిషన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు ..

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 28:**
రెండవ ముంబైగా, మైసూర్ ఉత్సవాల తరహాలో జరిగే ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలలో పోలీసులు నిరంతర నిఘా ఉంచి ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. ఆదివారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో డిఎస్పీ భావన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా వర్గాలు పనిచేస్తున్నాయి. ఎగ్జిబిషన్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఆకతాయి చేష్టల కట్టడికి శక్తి టీంల పర్యవేక్షణ కొనసాగుతోంది. అమ్మవారిశాల, శివాలయం, ఎగ్జిబిషన్ వద్ద సందర్శకుల రద్దీ క్రమబద్ధీకరణ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సి సి కెమెరాల ద్వారా క్యూ లైన్ల పర్యవేక్షణ పటిష్టంగా అమలు జరుగుతోంది. ఆలయాల వద్ద, ఎగ్జిబిషన్ వద్ద ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా, మునిసిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, అగ్నిమాపక శాఖ ల అధికారుల సమన్వయం తో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. ఏదైనా అత్యవసర పరిస్తితి వస్తే ప్రథమ చికిత్స,సిపిఆర్ చేయుటకు అందుబాటులో హెల్త్ టీములు ఉన్నాయి. శమీ దర్శనమున నిమిత్తం ఆలయాల వద్ద నుండి అమ్మ వారు, స్వామి వార్ల ఊరేగింపు సంధర్భంగా అదనపు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయ దశమి రోజున శమీ దర్శనం సంధర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మి చెట్ల వద్ద, స్పెషల్ పార్టీలు, రోప్ పార్టీల సహాయం తో,డ్రోన్ నిఘాతో పర్యవేక్షణ అమ్మ వారి తొట్టి మెరవణికి 150 మంది అదనపు సిబ్బంది తో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. రాబోవు నాలుగు రోజుల పాటు భక్తుల సందడి మరింత ఎక్కువ కానందున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసులతో సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. అత్యవసర సమయాలలో డయల్ 100, 101, 102, 112, 912100702 ప్రొద్దుటూర్ కమాండ్, కంట్రోల్ నంబర్లకు కాల్ చేయాలని డిఎస్పీ పి.భావన కోరుతున్నారు.


నూతన కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న డిఎస్పి భావన


ఎగ్జిబిషన్ వద్ద కంట్రోల్ రూంను ప్రారంభిస్తున్న డీఎస్పీ భావన


కరపత్రాలు విడుదల చేస్తున్న రైతు సేవ సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ

## తెలుగు గంగ కోసం రైతు సేవాసమితి గ్రామబాట

### జిల్లా అధ్యక్షులు ఏ.వి.రమణ..

**దువ్వూరు, సెప్టెంబర్ 28 :**
జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగునీటి ఆయకట్టు కలిగిన తెలుగు గంగ ప్రాజెక్టు రైతుల కోసం అక్టోబర్ ఒకటవ తేదీ నుండి కడప జిల్లా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే గ్రామబాట జయప్రదం చేయాలని జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ, దువ్వూరు మండల శాఖ అధ్యక్షుడు కృష్ణయ్య కోరారు. ఆదివారం దువ్వూరు పట్టణంలో గ్రామబాట వివరాల తో కూడిన కరపత్రం విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి, ఇరగం రెడ్డి శివారెడ్డి, ముడుమాల కొండారెడ్డి, జోన్నవరం సుబ్బారెడ్డి, నారుపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి హాజరై గ్రామబాట జయప్రదంలో అఖిల భారత రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వాములు అయితామని తెలియజేసి కరపత్రాలు విడుదల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కరపత్రాలు విడుదల కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, మాజీ సైనికుడు అంద్రోతు రామచంద్రుడు , అందే వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, గుర్రం జాషువాకు నివాళులు

**నందలూరు సెప్టెంబర్ 28 :**
మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ అరవపల్లెలోని బచ్చు భవన్ నందు దేశం గర్వించదగ్గ ఇరువురు మహనీయులు భగత్ సింగ్, గుర్రం జాషువా ల జయంతి పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయ భాస్కరరావు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయ భాస్కరరావు, లయన్ మన్నెం రామమోహన్ లు మాట్లాడుతూ గుర్రం జాషువా పల్నాడు ప్రాంతంలో జన్మించారని ఆ మహనీయుడు తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని అలనాటి మూఢాచారాలపై కలం జలుపిస్తూ సుప్రసిద్ధ నవలలు గబ్బిలం, పిరదోసి లాంటి మంచి ప్రాముఖ్యత పొందిన నవలలు రచించి తద్వారా సమాజాన్ని చైతన్యపరిచే ప్రయత్నం చేశారని అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమ పోరాటంలో వేలాదిమంది యువకులకు స్ఫూర్తిని నింపుతూ బ్రిటిష్ వారి పై పోరాటం సలిపి చరిత్ర పుటలకు ఎక్కిన స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ చిరస్మరణీయుడని ఆయన పంజాబ్ లో జన్మించారని, ఇప్పుడు ఆయన జన్మస్థలం దేశ విభజన కారణంగా పాకిస్థాన్లో ఉన్నదని, తన 13వ ఏటనే భారత స్వాతంత్ర ఉద్యమ పోకడలు అలవర్చుకొని యువకులందరినీ ఏకం చేసి ఉద్యమం చేస్తున్న సమయంలో స్వాతంత్ర సమరయోధుడు లాలా లజపతిరాయ్ ని బ్రిటిష్ వారు అమానుషంగా చంపడంతో ఆవేశానికి లోనై బ్రిటిష్ పోలీస్ అధికారిని చంపారన్న ఆరోపణ మీద ఢిల్లీ శాసనసభ మీద బాంబు వేశారన్న అకారణంగా నిండా పాతికేళ్లు కూడా నిండని ఆ నవ యువకుడిని ఉరితీసి చంపడం జరిగిందని , అటువంటి మహోన్నత వ్యక్తి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, మంటి మారయ్య,గండికోట కృష్ణ కుమార్, ఆంజనేయులు, తీగల కుంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల చిత్రపటాల వద్ద నివాళు లర్పిస్తున్న, డాక్టర్ జయ భాస్కరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు


## మందార్ టిఫిన్ హౌస్ ప్రారంభం

### ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ..

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 28:**
పట్టణంలోని వినాయక నగర్, ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో గబ్బిరెడ్డి జితేంద్ర నాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన మందార్ టిఫిన్ హౌస్ ను ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు ప్రజల కోసం టిఫిన్ హౌస్, వెజ్ అండ్ నాన్ వెజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ప్రొద్దుటూరు వాసులకు నూతన రుచులను సరసమైన ధరలకు అందించాలని వివరించారు. ఈ సందర్భంగా ఆయన టిఫిన్ హౌస్ ప్రాంగణాన్ని పరిశీలించి వినాయక నగర్, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు రెండు వైపులా దారి వుండటం కలిసి వచ్చే అంశమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, ఈశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గబ్బిరెడ్డి జితేంద్ర రెడ్డి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి


మందార టిఫిన్ హౌస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి


మీనాక్షి దేవిగా దర్శనమిస్తున్న వాసవీ మాత

## మీనాక్షి దేవిగా దర్శనమిచ్చిన వాసవీమాత

**దువ్వూరు, సెప్టెంబర్ 28:**
దువ్వూరులో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకంతో ప్రారంభమైన కార్యక్రమాలు, సాయంత్రం వాసవి మాత కు మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు అరవేటి సుబ్బారావు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**బద్వేల్ , సెప్టెంబర్ 28:**
బద్వేల్ పట్టణంలో లలిత కళాజీరామ పింఛం వ్యవస్థాపకులు కళా రత్న డాక్టర్ గొల్లపల్లి జయన్న ఆధ్వర్యంలో 1985- 86 పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడి పుల్లంరాజు తెలుగు అధ్యాపకులు మరియు సన్మాన గ్రహీతలుగా డివి శివరామకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు. మరియు కాకర్ల చెన్నారెడ్డి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సేల్స్ డివిజన్ కడప, అలాగే సభాధ్యక్షులు సభ నిర్వహణ స్వరాజ్యభూషణ్ మరాఠా రత్న, డాక్టర్ , ఎం కె బి ఎన్ ఆర్ సాగర్, పాల్గొన్నారు. మొదటగా పూజ్య గురువుల ఉపన్యాసంతో విద్యార్థులను ఆనందింపజేశారు. అనంతరం పూర్వ విద్యార్థి అయినటువంటి గొల్లపల్లి జయన్న వారి యొక్క చిన్ననాటి జ్ఞాపకాలను సభాముఖంగా తెలియజేశారు. అనంతరం సన్మాన గ్రహీత ప్రముఖ లాయర్, డివి శివరామకృష్ణ చక్కటి ప్రసంగాన్ని అందించి, నేటి సమాజంలో గురువులకు ఇచ్చే గౌరవాన్ని గురించి తెలియజేశారు. అనంతరం కాకర్ల చెన్నారెడ్డి పాల్గొని విద్యార్థి దశలో తను పొందిన అనుభవాన్ని గురించి తెలిపారు, అనంతరం అందరు కలిసి తెలుగు అధ్యాపక గురువైన గడి పుల్లంరాజును శాలువతోను పూలమాలలతోనూ ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత లైన శివరామకృష్ణ మరియు కాకర్ల చెన్నారెడ్డి ని లలిత కళాభిరామ పించన్ తరుపున శాలువతోను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అందరు కలిసి ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో గ్రూప్ ఫోటో తీసుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు రాష్ట్ర అవార్డు గ్రహీత సామ్రాట్ శ్రీ ఎస్ భజన పుల్లయ్య అల్లుడు ప్రసాదరావు పాల్గొన్నారు.


గురువును సన్మానించిన పూర్వ విద్యార్థులు

## గుండె పదిలం చేసుకోండి

### బయటి ఆహారం తింటే ఆరోగ్య సమస్యలే. . ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి .. డాక్టర్ కిరణ్ లక్కిరెడ్డి, డాక్టర్ సౌమ్యారెడ్డి..

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 28 :**
ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ద వహించాలని గుండె సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, సరైన సమయానికి నిద్ర మంచి ఆహారం, తగినంత వ్యాయామం, ఉండాలని డాక్టర్ కిరణ్ లక్కిరెడ్డి కుమార్ రెడ్డి.సౌమ్యారెడ్డి. తెలిపారు. ఆదివారం పట్టణంలోని వెంకటేశ్వర్ల పేటలోని సరస్వతీ విద్యా మందిరంలో వరల్డ్ కార్డియాలజీ డే సందర్భంగా కార్డియాలజీ, న్యూరాలజీ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, 2డి ఎకో, నరాల సంబంధిత వ్యాధులకు సంబంధించి దాదాపు 170 మంది ప్రజలు చికిత్స పొందారు. ఈ సందర్భంగా పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ తాము స్వతహాగా జమ్మలమడుగు వాసుల మైన హైదరాబాద్ లో వైద్యులు గా పని చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చిన్న వయసులోనే గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్స్ అధికంగా వస్తున్నాయని, అధికంగా బయటి ఆహారం తినడం, శారీరక శ్రమ తగ్గడం వలనే ఈ పరిస్థితి అని కావున పోషకాహారం తీసుకుంటూ వ్యాయామం లేదా వాకింగ్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి, గోనా రవికుమార్ రెడ్జి తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు కిరణ్ లక్కిరెడ్డి కుమార్ రెడ్డి. సౌమ్య రెడ్డి

## కాంగ్రెస్ ది అభివృద్ధి , సంక్షేమ బుక్

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, షానవాజ్ ..

**కదిరి, సెప్టెంబర్ 28:**
వైకాపా ,టిడిపి కూటమి పార్టీలు రాష్ట్రానికి పట్టిన రాహు కేతువులని ,దొందు దొందే యని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ కదిరి అసెంబ్లీ నియోజకవర్గపు సమన్వయకర్త షా నవాజ్ ఆధ్వర్యంలో ఆదివారం కదిరిలో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ,అరాచక ,మద్య , డ్రగ్ ,గంజాయి, బూతుల ఆంధ్ర ప్రదేశ్ గా తయారుచేసి అధికారం కోల్పోయింది అన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి పాలనాలో రాష్ట్ర పరిస్థితి మరింత అద్వాన్నంగా తయారయింది అన్నారు. పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్లు తయారైందన్నారు.

## ప్రొద్దుటూరు వాసులకు హైదరాబాద్ రుచులు పరిచయం

### ఓల్డ్ సిటీ అరేబియన్ మండీ ఓనర్ షంషురుద్దీన్..

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 28:**
ప్రొద్దుటూరు వాసులకు హైదరాబాద్ రుచులు పరిచయం చేస్తామని ఓల్డ్ సిటీ అరేబియన్ మండీ ఓనర్ షంషురుద్దీన్ తెలిపారు. స్థానిక జమ్మలమడుగు రోడ్డు లోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఆయన ఓల్డ్ సిటీ అరేబియన్ మండీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ డిషెస్ తో నహరీ పాయ నూతన ఐటమ్ ఉదయం 5:30 కె తమ హొటల్ లో అందుబాటులో వుంచుతామని తెలిపారు. కడప జిల్లాలో ఇంతవరకు లేని ఐటమ్ నహరీ పాయా రోటీ అని, దీనితో పాటు తక్కువ ధరలో 120 వెరైటీ లతో ఐస్ క్రీమ్ పార్లర్, ప్రొద్దుటూరులో మంచి రుచికరమైన బిర్యానీ అందిస్తున్నామని వివరించారు. హైజీనిక్ గా బిర్యానీ ప్యాక్ అందిస్తామన్నారు. అనుభవజ్ఞులైన చెఫ్ మా వద్ద వున్నారు. హైదరాబాద్ లో లభించే స్వీట్లు ప్రొద్దుటూరు కు పరిచయం చేస్తున్నామన్నారు. నాన్ వెజ్ మండీ, బిర్యానీ, చైనీస్ ఐటమ్స్, ఫుడ్ కోర్టు అందుబాటులో వుందన్నారు.


మాట్లాడుతున్న ఓల్డ్ సిటీ అరేబియన్ మండీ నిర్వాహకుడు షంషురుద్దీన్

## 400 ఏళ్ల చరిత్ర గల వేణుగోపాల స్వామి ఆలయం

### స్వామివారి తెప్పోత్సవం చూద్దాం రారండి.. ధర్మకర్త బోవిల్ల నందగోపాల్ రెడ్డి, . మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..

**అట్లూరు, సెప్టెంబర్ 28:**
మండలంలోని కొండూరు గ్రామంలో సుమారు 400 ఏళ్ల చరిత్ర గల వేణుగోపాల స్వామి ఆలయంలోస్వామి వారి తెప్పోత్సవం కార్యక్రమం అక్టోబర్ 2 తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి ఘనంగా జరగనుందని శ్రీ వేణు గోపాలస్వామి ఆలయ ధర్మకర్త బోవిల్ల నందగోపాల రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ బోవిల్ల.రామకృష్ణారెడ్డి లు తెలిపారు. స్వామివారి తెప్పోత్సవంలో పాల్గొంటే వచ్చే కీడు సైతం దూరమై అంతా శుభం జరుగుతుందన్నారు. ఇలా స్వామివారి తెప్పోత్సవం సందర్భంగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేశామన్నారు. ధర్మకర్త నందగోపాల్ రెడ్డి స్వామివారి తెప్పోత్సవంలో తాము సైతం పాల్గొనడం తమకు దక్కిన గొప్ప అవకాశం గా భావిస్తున్నామన్నారు. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించనున్న తెప్పోత్సవం వైభవంగా సాగనుందన్నారు.



ఈ తెప్పోత్సవం నిర్వహణపై ఆలయ కమిటీ చైర్మన్ బోవిల్ల నందగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతో విశిష్టత కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామ సమేత స్వామివారి తెప్పోత్సవాన్ని దర్శిస్తే చాలు సకల కోరికలు సిద్ధిస్తాయని ఎన్నో ఏళ్లుగా భక్తులకు విశ్వాసం అన్నారు. సుమారు 30 సంవత్సరాల క్రితం ఇదే గ్రామంలో తెప్పోత్సవం ఘనంగా అంగరంగ వైభవంగా



నిర్వహించామని ఈ సంవత్సరం మరల సుమారు 30 సంవత్సరాల తర్వాత నిర్వహించ బోతున్నామని స్వామివారి తెప్పోత్సవంలో పాల్గొంటే వచ్చే కీడు సైతం దూరమై అంతా శుభం జరుగుతుందన్నారు. ఇలా స్వామివారి తెప్పోత్సవం సందర్భంగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఏర్పాటుచేశామన్నారు.
దేవదేవుల తెప్పోత్సవాన్ని వీక్షిస్తే చాలునయా సకల కోరికలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. అందుకే ప్రత్యేక పర్వదినాలను పురస్కరించుకుని కొండూరు గ్రామంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ను వైభవంగా నిర్వహిస్తారు. ఈ తెప్పోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు సైతం అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాక తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఇలా వైభవోపేతంగా సాగనుంది. కొండూరు గ్రామం లోని ఎర్ర చెరువు వద్ద స్వామివారి



తెప్పోత్సవ కార్యక్రమాన్నివేలాదిగా హాజరైన భక్త జన సందోహం మధ్య వీక్షించనున్నారు. అలాగే కొండూరు వేణుగోపాలస్వామి ఆలయంలో అక్టోబర్ 2 తేదీ ఉదయంనూతన ధ్వజస్తంభం ప్రతిష్ట, మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం, అనంతరం మధ్యాహ్నం 3గంటలకు పారు వేట కార్యక్రమం అనంతరం ఎర్ర చెరువు వద్ద తెప్పోత్సవం కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం, తెప్పోత్సవం జరగనున్న ఎర్ర చెరువు ప్రాంగణం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్న పరిసరాలను మరియు పూజారి శ్రీ సత్యనారాయణ శర్మ స్వామి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ఏర్పాట్లు, గ్రామ పెద్దలు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాలకొండు. రాజగోపాల్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించి

## శ్రీశ్రీ హొలీస్టిక్ హాస్పటల్ ఆధ్వర్యంలో 3కే వాకాథన్

**ప్రొద్దుటూరు , సెప్టెంబర్ 28:**
సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరులోని శ్రీశ్రీ హొలీస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం 3కే వాకేథన్ ని నిర్వహించారు. గుండె సంరక్షణపై, ఆరోగ్యకరమైన జీవన శైలి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ గుండె నొప్పి వచ్చే ముందు లక్షణాలు చాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట మరియ గుండె దడ ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే గుండె సంబంధిత వైద్య సహాయం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఎందుకంటే ప్రారంభంలోనే రోగ నిర్ధారణ చేసుకోవడం వలన ఎక్కువ నష్టాన్ని నివారించవచ్చని, గుండె ఆరోగ్యంగా ఉండాలంటే కనీసం రోజుకు 30 నిమిషములు వ్యాయామం చేయాలని మరియు ఆహారంలో కొవ్వు పదార్థాలను తగ్గించుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని, హెల్తీ ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ వైద్యులు డాక్టర్ హరీష్ బాబు,జనరల్ మేనేజర్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రాజశేఖర్ వర్మ

# చంద్రబాబు అక్రమ వసూళ్లకు రెగ్యులేటరీ కమిషన్ కళ్లెం

## ఈఆర్‌సీ నిర్ణయం ప్రభుత్వానికి చెంపపెట్టు .. కూటమి ప్రభుత్వానికి ఏపీఈఆర్‌సీ మొట్టికాయలు.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ..

**నెల్లూరు, సెప్టెంబర్ 28:**
చంద్రబాబు అక్రమ వసూళ్లకు రెగ్యులేటరీ కమీషన్ కళ్లెం వేసిందని, ఈఆర్‌సీ నిర్ణయం ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన అనుమతి లేకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపినందుకు ప్రభుత్వానికి ఏపీఈఆర్‌సీ తలంటితే సిగ్గుపడాల్సిందిపోయి ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ చార్జీలను తగ్గిస్తున్నట్లుగా ఎల్లో మీడియా ద్వారా చంద్రబాబు ప్రచారం చేసుకోవడం ఆయన దివాలాకోరుతనంకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూడౌన్ వల్ల వినియోగదారులకు వెనక్కివ్వాల్సిన రూ.923.55 కోట్లను తాను ఎందో ఉదారంగా తగ్గిస్తున్నట్లు చెప్పుకోవడానికి సిగ్గులేదా అని ప్రశ్నించారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిందే కాకుండా, సీఎం అయిన ఏడాదిలోనే ప్రజలపై చంద్రబాబు రూ.19 వేల కోట్ల విద్యుత్ భారం మోపాడని ధ్వజమెత్తారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తంలో రూ.923.55 కోట్లను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) డిస్కంలను ఆదేశించింది. తమ అనుమతి లేకుండా విద్యుత్ చార్జీల రూపంలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేయడంతో ఏపీ ఈఆర్‌సీ మొట్టికాయలు వేసిందన్నారు. దీంతో ప్రభుత్వం వెనక్కి ఇచ్చి తీరాల్సిన పరిస్థితి ఎదురైంది. కానీ అక్రమంగా దోచుకున్న డబ్బును వెనక్కి ఇవ్వడం కూడా ప్రజలకు మేలు చేస్తున్నట్టు ఎల్లో మీడియాలో కలరింగ్ ఇచ్చుకోవడం సిగ్గుపడాల్సిన అంశం అన్నారు. ట్రూ అప్ చార్జీలపై విచారణ జరిపిన విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలు చెప్పిన లెక్కలు, కొనుగోలు వ్యయంలో భారీ వ్యత్యాసం గుర్తించి క్రమంగా వసూలు చేసిన మొత్తంలో రూ.923.55 కోట్లను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని ఆదేశించిందన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచనని ఎన్నికల్లో హామీ ఇచ్చిన


మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి

చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఏడాదిలోనే విద్యుత్ రూ.19వేల కోట్లు చార్జీలు పెంచడమే కాకుండా ఏపీ ఈఆర్‌సీ అనుమతి కూడా తీసుకోలేదని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి మాట తప్పిన కూటమి ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. దోచుకున్న సొమ్మును తిరిగివ్వాలని విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశిస్తే దానికి ఎల్లో మీడియా రంగులద్ది చంద్రబాబుని జాకీలతో పైకి లేపుతోంది అన్నారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ విద్యుత్ చార్జీలు పెంచి ట్రూఅప్ చార్జీలు వసూలు చేయడం తప్ప, చార్జీలు తగ్గించి ట్రూ డౌన్ చేయడం లేదని, నేడు చంద్రబాబు హయాంలో ట్రూ డౌన్ చేస్తున్నట్టు గొప్ప ఘనతగా ఎల్లో మీడియా ప్రచారం చేస్తోంది అన్నారు. వైయస్సార్‌సీపీ హయాంలో ఏనాడూ ఏపీ ఈఆర్‌సీ నిబంధనలను అతిక్రమించి ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపనేలేదు అన్నారు. ప్రజల నుంచి ఒక్క రూపాయి కూడా లాక్కోవాలని ఆలోచించలేదు కాబట్టే చంద్రబాబులా మొట్టికాయలు తినలేదు. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయి కూడా చంద్రబాబు ప్రజలకు మేలు చేస్తున్నాడని నమ్మించాలనుకోవడం దారుణం అన్నారు.

***రూ.2,758.76 కోట్లు ప్రతిపాదిస్తే రూ.1,863.64 కోట్లకే అనుమతి..***

2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.2,758.76 కోట్లు ఇంధన, విద్యుత్ కొనుగోలు సర్దుబాటు (ట్రూ అప్) చార్జీలను డిస్కంలు ఈ ఏడాది జూలైలో ప్రతిపాదించాయి అన్నారు. ఇందుకు ఏపీఈఆర్‌సీ నుంచి అనుమతి కోరగా వీటిపై విచారణ జరిపిన ఏపీ ఈఆర్‌సీ డిస్కంలు చెప్పిన లెక్కలు, విద్యుత్ కొనుగోలు వ్యయంలో భారీ వ్యత్యాసాన్ని గుర్తించింది అన్నారు. డిస్కంలు అడిగిన దానికి యథాతథంగా ఆమోదం తెలపకుండా రూ.895.12 కోట్లు తగ్గించి.. రూ.1,863.64 కోట్లకు మాత్రమే అనుమతినిచ్చింది అన్నారు. అలాగే గత ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను అధిక ధరలకు కొనుగోలు చేసిందంటూ తప్పుడు ప్రచారం చేసిన కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఏపీ ఈఆర్‌సీ అనుమతించిన దానికి మించిన ధరకు విద్యుత్ కొనుగోలు చేసింది అన్నారు. ఏపీ ఈఆర్‌సీ యూనిట్‌కు రూ.5.27కు కొనమని చెబితే.. ఈపీడీసీఎల్ యూనిట్ రూ.5.84 చొప్పున, సీపీడీసీఎల్ రూ.5.86 చొప్పున, ఎస్పీడీసీఎల్ యూనిట్ రూ.5.89 వెచ్చించి విద్యుత్ కొన్నట్టు ప్రతిపాదనలో తెలిపాయి అన్నారు. విద్యుత్ కొనుగోలు ఖర్చు కూడా రూ.34,517 కోట్లకు అనుమతి ఉంటే.. రూ.45,476 కోట్లు వెచ్చించామని డిస్కంలు చెప్పాయి అన్నారు. ఇందులో రూ.44,624 కోట్లకు ఏపీ ఈఆర్‌సీ ఆమోదం తెలిపింది అన్నారు. కాగా.. ప్రసార, పంపిణీ (ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్) నష్టాలు 10.17 శాతమని డిస్కంలు ప్రతిపాదిస్తే ఈఆర్‌సీ మాత్రం 9.87 శాతానికే అంగీకరించింది అన్నారు.

***యూనిట్ పై 40 పైసలు అదనంగా వసూలు....***

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతి నెలా యూనిట్‌కు రూ.0.40 పైసలు చొప్పున అదనంగా డిస్కంలు వసూలు చేశాయి అన్నారు. ఇందులో ఎస్పీడీసీఎల్ రూ.1,106.56 కోట్లు, సీపీడీసీఎల్ రూ.614.86 కోట్లు, ఈపీడీసీఎల్ రూ.1,065.76 కోట్ల చొప్పున ఇప్పటికే రూ.2,787.18 కోట్లు వసూలు చేసేశాయి అన్నారు. ఈ మొత్తం నుంచి అనుమతించిన రూ.1,863.64 కోట్లు పోగా.. మిగిలిన రూ.923.55 కోట్లను ఈ ఏడాది నవంబర్ నెల బిల్లు నుంచి ట్రూ డౌన్ చేయాలని ఈఆర్‌సీ ఆదేశించింది అన్నారు. అంటే ఇప్పటికే ప్రజల నుంచి వసూలు చేయాల్సిన దానికంటే అదనంగా వసూలు చేశారని, దానిని 12 సమాన వాయిదాల్లో ప్రతి నెలా విద్యుత్ బిల్లుల్లో యూనిట్‌కు రూ.0.13 పైసల చొప్పున సర్దుబాటు చేయాలని అదేశించింది అన్నారు. ఈఆర్‌సీ నిర్ణయం ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. 2024 నవంబర్ బిల్లు నుంచే రూ.6,072.86 కోట్ల భారాన్ని వసూలు చేస్తుండగా ఈ ఏడాది జనవరి బిల్లు నుంచి మరో రూ.9,412.50 కోట్ల అదనపు భారం మోపింది అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారులకు ఇచ్చే బిల్లుల్లో యూనిట్‌కు రూ.0.40 చొప్పున అదనంగా వసూలు చేయడం ఏడాది ప్రారంభంలోనే మొదలు పెట్టారు. అలా ఈ ఏడాది మార్చి వరకూ జనం డబ్బును అదనపు చార్జీల పేరుతో దోచేశారు అన్నారు.


వేమాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కిరణ్ కుమార్ రెడ్డి

## అక్కంపేటలో వేమాలమ్మ దేవతకు పొంగళ్లు

**నెల్లూరు, సెప్టెంబర్ 28:**
నెల్లూరు జిల్లాలోని మనుబోలు మండలం లో వెలసి యున్న అక్కంపేట గ్రామ దేవత వేమాలమ్మకు ఆదివారం నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పొంగళ్ళు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు టెంకాయలు కొట్టి భక్తిని చాటుకున్నారు. అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, షబ్బీర్ భాయ్, శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరి రెడ్డి, దొడ్ల శ్రీనివాసులు రెడ్డి పెద్ద ఎత్తున గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.


భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన దృశ్యం

## ఘనంగా భగత్ సింగ్ జయంతి

**నెల్లూరు, సెప్టెంబర్ 28 :**
స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా, విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించినట్లు, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుడు ఆయనని తెలిపారు. నన్ను చంపవచ్చు కానీ, నా ఆలోచనలను చంపలేరు, వాళ్లు నా శరీరాన్ని నాశనం చేయవచ్చు కానీ, స్వేచ్ఛ జన్మహక్కు అని చాటిన మహోన్నత వ్యక్తి ఆయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్, ముస్తాఫ్, సూరజ్, మహీధర్, నదీప్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 20 సూత్రాల అమలు కమిటీ చ్కెర్మన్ విస్తృత తనిఖీలు

**నెల్లూరు,సెప్టెంబర్ 28 :**
ఏమ్మా జిఎస్టీ తగ్గింది కదా. తగ్గిన ధరకే వస్తువులు ఇస్తున్నారా.. ఏం సార్ బ్కెక్‌ల ధరలు బాగా తగ్గాయి కదా... బ్కెక్‌లపై ధరలు తగ్గించారా.. ఇన్సూరెన్సులపై పూర్తిగా జిఎస్టీ లేదు. ఈ సమాచారం మీకు తెలుసా అని 20 సూత్రాల అమలు కమిటీ చ్కెర్మన్ లంకా దినకర్ వినియోగదారులతో మమేకమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జిఎస్టీ 2.0 అమలు తీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఆదివారం ఉదయం నెల్లూరునగరంలోని డిమార్ట్, హీరోహోండా, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలను లంకా దినకర్ తనిఖీ చేశారు. జిఎస్టీ అమలుచేస్తున్నారా, లేదా అని స్వయంగా పరిశీలించారు. డిమార్ట్‌లో పలు వస్తువుల ధరలను పరిశీలించి వినియోగదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జిఎస్టీ 2.0 అమలుకు ముందు, సెప్టెంబరు 22 నుంచి జిఎస్టీ 2.0 అమలు చేసిన తర్వాత తగ్గిన ధరల తేడాను వినియోగదారులకు వివరించారు. హీరోహోండా షోరూంలో జిఎస్టీ 2.0 వలన తగ్గిన బ్కెక్ ధరల వివరాలను ప్రచురించిన బోర్డును పరిశీలించారు. ఒక వినియోగదారునికి నూతన బ్కెక్ తాళం అందించారు. అలాగే స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని సందర్శించి,


జీఎస్టీ 2.0 అమలు తీరును పరిశీలిస్తున్న 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్

ఇన్సూరెన్స్‌పై పూర్తిగా జిఎస్టీ తొలగించిన విషయంపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఇన్సురెన్స్ అందరికి అందుబాటులో లభ్యమవుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ ఫలాలతో అందరికి మేలు చేకూరుతుందని ఈ సందర్భంగా లంకా దినకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చ్కెర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, జిఎస్‌టి జాయింట్ కమిషనర్ వై కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ఎం సత్యప్రకాష్, కందుకూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రేబిస్ దినోత్సవం

**నెల్లూరు, సెప్టెంబర్ 28:**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఛైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ ఏఆర్ వి క్లినిక్ నందు ప్రపంచ రేబీస్ దినోత్సవం లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన ప్రతి సంవత్సరం సెప్టెంబరు 28న నిర్వహించడం జరిగిందని ఏఆర్ వి క్లినిక్ కన్వీనర్ బిరుదువోలు వెంకు రెడ్డి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కన్వీనర్ మాట్లాడుతూ మన నెల్లూరు జిల్లా లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు 1996లో రెడ్ క్రాస్ ఆద్వర్యంలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సెంటర్ ను ప్రారంభించబడి 29 సంవత్సరాలు పూర్తి చేసుకోవటం చాలా సంతోషముగా ఉందని తెలియచేసారు.ప్రపంచ వ్యాప్తంగా ఒక సంవత్సరంలో సుమారుగా 60 వేల మందికి పైగా రేబిస్ వ్యాదితో మరణిస్తుంటే, అందులో సుమారు 20 వేల మంది మనదేశంలోనే రాబిస్ వ్యాధి తో మరణిస్తున్నారని మరణిస్తున్న వారిలో 15 సంవత్సరముల లోపు పిల్లలే అధికముగా ఉంటున్నారని తెలియచేసారు. నెల్లూరు రెడ్ క్రాస్ ఏఆర్ వి వ్యాక్సిన్ సెంటర్ లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ను రోజుకు 50 నుండి 60 మంది మరియు సంవత్సరానికి సుమారుగా 17 వేల మందికి


లూయిస్ పాశ్చర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దృశ్యం

వ్యాక్సినేషన్ అతి తక్కువ ధరతో చేస్తున్నామని తెలిపారు. వ్యాక్సినేషన్ సదుపాయం పొందుతున్న రోగులకు వ్యాక్సినేషన్ తో పాటు కుక్కల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలు ఇతర జంతువుల ద్వారా రేబిస్ వ్యాధి సోకకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కూడా కల్పిస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ఏ ఆర్ వి క్లినిక్ కమిటీ సభ్యులురాఘవేంద్రరావు ,పి .ఎల్లయ్య, బి .విజయ్ కుమార్ రెడ్డి, తిమ్మరాజు ఏ ఆర్ వి స్టాఫ్, పాల్గొన్నారు.


డిజిటల్ బుక్ యువర్ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్సీ, వైసిపి నేతలు

## డిజిటల్ బుక్ క్యూఆర్ పోస్టర్ ఆవిష్కరణ

**నెల్లూరు, సెప్టెంబర్ 28:**
అన్యాయానికి గురైన వైసీపీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, మేరుగ మురళి, సంజీవయ్యలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరుసిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిడిజిటల్ బుక్ క్యూఆర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని ఇబ్బంది పెట్టిన వారిపై ఫిర్యాదు చేసేందుకు డిజిటల్ బుక్ ఒక అస్త్రమని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితెలిపారు. తమను ఇబ్బంది పెట్టిన వారిపై కార్యకర్తలుఈ బుక్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలు ఫిర్యాదు చేసిన వారిపై తప్పకుండా శిక్ష పడేలా చర్యలు ఉంటాయన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న సిపిఐ నాయకులు

## మార్కెట్ బాధితులను పరామర్శించిన సిపిఐ నాయకులు

**నెల్లూరు, సెప్టెంబర్ 28:**
సంతపేట మార్కెట్ కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన బట్టల షాప్స్ బాధితులకు పరామర్శించిన సిపిఐ నాయకులునష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగాఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జమలయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సంతపేట మార్కెట్లో బట్టలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మహిళలు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల తమ అంగట్లో ఉన్న బట్టలు వస్తువులు కాలి బూడిద అయిపోయినాయి దాదాపు 30 అంగళ్లు ఉన్నాయి వీళ్లంతా పూర్తిగా నష్టపోయారు వీళ్ళకి వెంటనే అన్ని విధాలుగా ఆదుకోవాలి ప్రతి కుటుంబానికి రెండు లక్షలు నష్టపరిహారం కింద ఇవ్వాలి ఇలాంటి మళ్లీ జరగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలి వీళ్ళకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఇచ్చేంతవరకు బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్,షాజహాన్ బాధితులు పద్మ, అనిత, కుమారి, సీమ, సురేఖ, జ్యోతి, కవిత, లక్ష్మి, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గాజుల అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**రామకుప్పం, సెప్టెంబర్ 28:**
నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలో ఏడవ రోజు గాజుల అలంకారం, అనిగనూరులో వెండి కవచం అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం అభిషేకాలు, వివిధ పుష్పాలతో అలంకరించి దీపారాధన చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు ముక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.


విశేష అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవార్లు



## మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం

**ఎల్ఎన్ పేట, సెప్టెంబర్ 28:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాలక్ష్మీదేవి అవతారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు.లక్ష్మీ నర్సు పేట మండలంలోని బసవరాజు పేట చెవిటమ్మ తల్లి ఆలయ ఆవరణలో మహాలక్ష్మీదేవి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు జగన్నాథ పత్రి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయాన్ని విద్యుత్ దీపంతో సుందరంగా అలంకరించారు.

## పవన్ కళ్యాణ్‌కు జన్మదిన వేడుకలు

*జనసేన పార్టీ సమన్వయకర్త టి.రంగస్వామి..*

**రోళ్ల, సెప్టెంబర్ 28 :**
మడకశిర టౌన్ ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ కోసం 2014 నుండి అహర్నిశలు కష్టపడి పార్టీకి ఎంతో కృషి చేసారని కొనియాడారు.జనసేన పార్టీ మడకశిర టౌన్ ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలను వందేళ్లు జరుపుకోవాలని ఆకాక్షించారు.


పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సమన్వయ కర్త రంగస్వామి


స్వామివారి వాహన సేవలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

## శ్రీవారి మోహిని ఉత్సవంలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు, సెప్టెంబర్ 28:**
తిరుమల క్షేత్రంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం ఉదయం మలయప్పస్వామి మోహిని అవతారంలో దర్శనం కల్పించారు. స్వామివారి వాహన సేవలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మలయప్ప స్వామి అద్భుతమైన మోహినీ అలంకారంలో, సర్వాలంకార భూషితుడై భక్తులను కటాక్షించారు.స్వామివారి పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు కూడా అలంకృతుడై భక్తులకు అభయం ఇచ్చారు. స్వామివారి వాహన సేవను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారా చెడు గుణాలు దూరం

## ఓం శాంతిలో దసరా వేడుకలు .. బ్రహ్మ కుమారీ సుధారాణి ..

**హిరమండలం,సెప్టెంబర్ 28:**
శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హిరమండలంలోని ప్రజాపతి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం (ఓం శాంతి) కేంద్రంలో దసర వేడుకలు ఘనంగా


దేవతామూర్తుల అలంకారంలో మహిళలు


దేవతామూర్తుల అలంకారంలో మహిళలు,బ్రహ్మకుమారీలు

నిర్వహించారు. లక్ష్మీదేవి, దుర్గ దేవి, సరస్వతి దేవి, ప్రతిబింబించే వేషధారణ లు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీ,రాజయోగిని సుధారాణి మాట్లాడుతూ దశ వికారాలు పై విజయం సాధించడం విజయ దశమి పండుగ జరుపుకుంటారు. అలాగే మానవు ల్లోని చెడు గుణాలు ఆద్యాత్మిక భావాలు తో దూరమై దైవ శక్తి పొందడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీ లు మోహిని రాజ్యలక్ష్మి విజయలక్ష్మి వనజాక్షి చంద్రిక తదితరులు పాల్గొన్నారు

## శ్రీదేవి మహత్యం నాటిక పోస్టర్ విడుదల

**అమరాపురం సెప్టెంబర్ 28.**
అమరాపురం పురాతన కాలం నాటి కోటవీధిలో వెలసిన శ్రీచోళమాంబ దేవి ఆలయం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి నిర్వహించే పౌరాణిక నాటిక శ్రీదేవి మహత్యం పోస్టల్ ఆలయ కమిటీ అధ్యక్షులు ఏ యం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ సందర్భంగా శ్రీచోళమాంబదేవి ఆలయ కమిటీ అధ్యక్షులు ఏ యం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ మంగళవారం రాత్రి పౌరాణిక నాటక ప్రదర్శన చేయడం జరుగుతుందని తెలిపారు ఇందులో మద్దనకుంట అమరాపురం,ఈరపురం, పుల్లికుంట,తమదేపల్లి గ్రామాల నుంచి కళాకారులు వివిధ పాత్రలు ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు .నాటక ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు కోరారు.



శ్రీవారి గరుడ సేవ రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు

## శ్రీవారి గరుడ సేవ రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**పామిడి సెప్టెంబర్ 28:**
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా ఆదివారం శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు శ్రీవారి గరుడ సేవ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తిగీతాలను ఆలపించగా లక్ష్మయ్య భగవద్గీత గానం చేశారు. ఆర్యవైశ్యసంఘం, మహిళ మండలి వారు విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. వాసవిమాతృ మండలి వారు రాత్రి బాలల్లో దైవభక్తి దేశభక్తిని పెంపొందించేందుకు విచిత్ర వేషధారణ పోటీలను నిర్వహించారు. శ్రీవారి గరుడ సేవ రూపంలో దర్శనమిచ్చిన శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.



శివ బాలయోగి ఆశ్రమంలో మీనాక్షిగా, పాతఊరులో అమ్మవారు, రేణుక యల్లమ్మ, శ్రీ వేద గాయత్రీమాత అలంకారం

# జగజ్జననీ పాహిమాం.. పాహిమాం...

**అనంతపురం కల్చరల్ , సెప్టెంబర్ 28:**
శరన్నవరాత్రుల్లో భాగంగా నగరంలోని పలు ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీశివబాల యోగి మహరాజ్ వారి ఆశ్రమంలో నవరాత్రి సందర్భంగా అనంతేశ్వరి అనంతేశ్వర స్వామివారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం, పుష్పార్చన, మహా మంగళహారతి తదుపరి తీర్థ ప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం అనంతేశ్వరి దేవి మీనాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది . శివకోటి దేవస్థానంలో శ్రీ లలితా శివకామేశ్వరి దేవి సమేత శ్రీ శివ కామేశ్వర స్వామి. శ్రీ మండపంలో ఏకవీరిక దేవిగా దర్శనం ఇచ్చారు. శ్రీ కొల్లాపూర్ మహాలక్ష్మి ఆలయం లో మహా చండీ అవతారంలో శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు దర్శనమిచ్చారు. శృంగేరి శంకర మఠంలో శారదా పరమేశ్వరి వీణా శారద అలంకరణ లో భక్తులు కు దర్శనం ఇచ్చారు..యాగశాల యందు వేదపండితులు గణపతి అధర్వణ శీర్ష 21 సార్లు హెూమం, అరుణ హెూమం, సూర్య నమస్కారములు కలశపూజ రుద్రాభిషేకం, పూర్ణాహుతి,మహా మంగళహారతి,సువాసినిలచే లలిత సహస్రనామ పారాయణం చేసారు. సాయంత్రంము ఊంజల్ సేవా, రథోత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది. తపోవనం లోని శ్రీ వేద గాయత్రి దేవాలయంలో శ్రీ వేద గాయత్రి అమ్మవారు శ్రీ దాక్షాయిని దేవి అలంకారంతో భక్తులను కరుణించారు. పాత ఊరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయములో జగజ్జనని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శ్రీ పల ములతో (అడవి టెంకాయలు ఏకాక్షి నారికేళం) దివ్య అలంకారాల్లో లో దర్శనమిచ్చారు. పాతూరు దత్తాత్రేయ స్వామి దేవస్థానం శృంగేరి మఠం నందు జరిగినటువంటి లలితా సహస్రనామ హెూమ వేద పండితులు నిర్వహించారు. శ్రీ చాముండేశ్వరి ఆలయంలో అమ్మవారు సంతాన లక్ష్మిగా సాక్షాత్కరించారు.




## గరుడ వాహనంపై విహరించిన భక్తవత్సలుడు

**అనంతపురం కల్చరల్ , సెప్టెంబర్ 28:**
బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆర్ ఎఫ్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ సాగుతున్నాయి. ఉదయం మూలవిరాట్లకు, ఉత్సవ విగ్రహాలకు విశేష అభిషేకాలను నిర్వహించారు. సాయంత్రం బాలాజీ వివిధ పుష్ప మాలలతో తులసి మాలలతో అలంకరించుకొని భక్తులకు కలువిందు చేస్తూ సాక్షాత్కరించారు.



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం




శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ గౌరీ దేవి అమ్మవారు

## శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ మహా చండీ దేవి అలంకారంలో శ్రీ గౌరీ దేవి అమ్మవారు...

**బెళుగుప్ప, సెప్టెంబర్ 28:**
బెళుగుప్పలోని శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అర్చకులు చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో శ్రీ మంజునాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కలశాన్ని ఏర్పాటు చేసి గౌరీదేవి ని శ్రీ మహా చండీ దేవి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామం, మహాశివపురాణం చదివారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు



కొల్హాపూర్ మహాలక్ష్మి, కాశీ విశ్వేశ్వర రామాలయంలో, శ్రీ చాముండేశ్వరి దేవిసంతానలక్ష్మిగా, వీణాశారదా పరమేశ్వరిగా అలంకారం



శ్రీ మహా చండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవీ మాత

## మహాచండీ అలంకారంలో వాసవీ మాత

**బెళుగుప్ప, సెప్టెంబర్ 28:**
బెళుగుప్పలో వెలసిన శ్రీ వాసవీ మాత ( శ్రీ కన్యకా పరమేశ్వరి) అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం,మహిళా, యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాత అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు శ్రీ వాసవి మాత అమ్మవారిని మహా చండీ అలంకారంలో అలంకరించి, సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



శ్రీ మహా చండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవీ మాత

# శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం అభివృద్ధికి కృషి

## శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు . టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ..

**పామిడి, సెప్టెంబర్ 28:**
శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయానికి చేరుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిని మనిషిగా గుర్తించి ఆపదలో ఆదుకున్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపు పొందుతామన్నారు. సంపాదించిన దానిలో కొంత సామాజికసేవ, నిరుపేదలను ఆదుకోవడానికి, ఆధ్యాత్మికతకు వినియోగించటం ద్వార మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందన్నారు. సేవాదృకృధంతో ముందుకెళ్తే నిరంతరం దేవుని కృప మనపై ఉంటుందని తెలియజేశారు. ప్రజాశ్రేయస్సు అభివృద్దే మా లక్ష్యం అన్నారు. శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి కృపతో అందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యసంఘం వారి విజ్ఞప్తి మేరకు సంఘానికి శ్మశాన వాటికకు స్థలాన్ని మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్యసంఘం వారు గుమ్మనూరు ఈశ్వర్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అద్యక్షులు ఉపేంద్ర, నారాయణమూర్తి, బి.వి.రత్నమయ్య, నల్లయ్య, నాగార్జున, రామ్మోహన్, శివరంగయ్య, సుధాకర్, టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకరచౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, కొట్టం మాలిక్, ముసలిరెడ్డి, బొమ్మా మోహన్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న గుమ్మనూరు ఈశ్వర్



థ స్వామి దేవాలయంలో నవరాత్రి పూజలో పాల్గొన్న మహిళలు



అమ్మవారిని దర్శించుకుంటున్న గుమ్మనూరు ఈశ్వర్

# కూటమి మాటలను జిల్లా ప్రజలు విశ్వసించడం లేదు

## ఆర్డిటిని రక్షించుకుంటాం.. పరిరక్షణ కమిటీ ప్రతిజ్ఞ..

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28:**
ఆర్డిటి పరిరక్షణ కోసం కూటమి పెద్దలు మాట్లాడుతున్న మాటలను అనంత ప్రజలు విశ్వసించడం లేదని, గత ఆరు నెలలుగా చెప్పిన మాటలే చెబుతున్నారు గాని సమస్య మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉందని ఆర్డిటి పరిరక్షణ కమిటీ నాయకులు అన్నారు. నగరంలో ఆదివారం జరిగిన ఆర్డిటి పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆర్డిటి పరిరక్షణ కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు జిల్లా ప్రజలు, అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, సిద్ధంగా ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాలలో దసరా పండుగను సైతం బహిష్కరించినా పండుగ పట్ల ప్రజలలో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయ కుండా ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదనే సదుద్దేశంతో పండుగ తర్వాత ఉద్యమంలోకి వెళ్లాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించ తలపెట్టిన "కేంద్ర కార్యాలయాల ముట్టడి" కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ ఆ కార్యక్రమం స్థానంలో జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్‌కి అర్డీటీ పరిరక్షణ కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయాలని నిర్ణయించామన్నారు. ఆ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీలు పాల్గొనాలని ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఇక్కడికి వచ్చి పేదలను అక్కున చేర్చుకున్న ఆర్డిటి వ్యవస్థాపకులు ఫెర్రర్ ఫాదర్(తండ్రి) అయితే ఇక్కడే పుట్టి,ఇక్కడే పెరిగిన ప్రభుత్వ పెద్దలు ఆర్డీటిని నిలుపుకోలేక చతికిలపడి,దోషి (నేరస్తుడు)గా నిలబడ్డారని, దీనిని బట్టి ఎక్కడ పుట్టారు అన్నది ముఖ్యం కాదని,పుట్టిన తరువాత జన్మభూమికి ఏమి చేశారన్నదే ప్రధానం.అందుకే ఆర్డిటి పరిరక్షణ జరగకపోతే జిల్లా ప్రజలు ఏ త్యాగాలకైనా సిద్ధపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి పర్యటన కమిటీ కన్వీనర్ సాకే హరి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రమణ, ఐఎఫ్టియు డి సురేష్, ఐఎంఎం బాష, బహుజన యువసేన చంద్రా చర్ల హరి, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి,లక్ష్మీదేవి, బేడ బుడగ జంగం అంజి, ఎంఆర్పిఎస్ చిన్న ఆంజనేయులు, బడికి రాజు, సామాజిక ఐక్యవేదిక శంకర, కుళ్ళాయప్ప, కళాకారులు ఎర్రి స్వామి, ఈశ్వర్, రామకృష్ణ, సూర్యనారాయణ, సంజీవ, గంగాధర్ పాల్గొన్నారు.




ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డిటి పరిరక్షణ కమిటీ సభ్యులు

# పంపనూరు ఆలయంలో వైభవంగా కళ్యాణోత్సవం

**ఆత్మకూరు, సెప్టెంబర్ 28:**
ఆశ్వియుజ మాస శుద్ద షష్ఠి సంధర్భంగా పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానములో లోకకళ్యాణార్థము "శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవము" వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సర్ప సూక్త పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ, ఆకుపూజ ,అర్చనలు నిర్వహించి మహానైవేద్యం పించారు మహామంగళహారతి అనంతరం స్వామివారికి పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి అభిషేకము, హెూమము, మరియు కళ్యాణోత్సవము నందు పాల్గొన్నారు.




పంపనూరు ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అలంకరణ

# భారీ వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

### మాజీ ఎంపి శ్రీమతి బుట్టా రేణుక..

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 28 :**
గోనెగండ్ల మండలంలోని గంజిహళ్లి,యనగండ్ల, ఐరన్ బండ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటి మునిగిన పంట పొలాలను సందర్శించి నష్టపోయిన రైతులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీటిలో మునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. గోనెగండ్ల మండలంలోని గంజిహళ్లి గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను, యనగండ్ల, ఐరన్ బండ, గ్రామాలలో గాజులదిన్నె ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వచ్చి చుట్టుపక్క గ్రామాలలో పంట పొలాల్లోకి నీరు వచ్చి మునిగిన పంటలను అధికారులు వచ్చి నష్టాన్ని అంచనా వేసి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఉల్లి పంటకు సరైన మద్దతు ధర లేక రైతులు ఇబ్బంది పడుతుంటే, ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు పంట నష్టపోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు నష్టపరహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల అధ్యక్షులు వేముగోడు కృష్ణారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు అల్వాల ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,జిల్లా యువజన విభాగం కార్యదర్శి ఇమ్రాన్, గోనెగండ్ల మండలం యువజన విభాగం అధ్యక్షులు జహంగీర్ భాష, నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు నజీర్ అహ్మద్, ఎమ్మిగనూరు మండలం యువజన విభాగం అధ్యక్షులు బసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బాధిత రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎంపి శ్రీమతి బుట్టా రేణుక, వైకాపా నేతలు



పత్తి పంటను పరిశీలిస్తున్న మాజీ ఎంపి శ్రీమతి బుట్టా రేణుక, వైకాపా నేతలు



శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారు

## శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ తగ్గుపర్తమ్మ

**బెళుగుప్ప, సెప్టెంబర్ 28 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో కులువైన శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి . శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం 7వ రోజు శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయమే అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి మూల విరాట్ కు పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చన, పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..

## శ్రీ ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన బూదిగుమ్మ శ్రీ పద్మావతి అమ్మవారు

**బెళుగుప్ప, సెప్టెంబర్ 28 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని బూదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు ఆదివారం ఆలయం ప్రధాన అర్చకులు వాసుదేవరాయ స్వామి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ ధనలక్ష్మి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మనసు, బుద్ధి, శరీరం, ఏది మనసులో తలుచుకుని ఏ పని తలపెట్టిన నిర్విఘ్నంగా నెరవేరాలని తల్లిని ప్రార్థిస్తూ, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సకల సంపదల ఐశ్వర్యములు సకల విద్యలు కలిగేలా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు




ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన బూదిగుమ్మ శ్రీ పద్మావతి అమ్మవారు

## ఒక్కలిగులను ఓబీసీ జాబితాలోకి చేర్చాలి

### అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ఏంఎస్ రాజు .. ధన్యవాదాలు తెలిపిన వివిం పాండురంగప్ప

**రొళ్ల, అగళి, సెప్టెంబర్ 28 :**
మడకశిర నియోజకవర్గంలో ఒక్కలిగా లింగాయత్, సాదర కులస్తులు 80 వేల కుటుంబాలు ఉన్నాయని వారిని ఓబీసీ జాబితాలకు చేర్చాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శనివారం జరిగిన అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిం పాండురంగప్ప వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉండడం కేంద్రంలో ఓసి జాబితాలో ఉండడంతో కేంద్ర డిఫెన్స్,విద్య, ఉద్యోగ, అవకాశాలు కోల్పోతున్నారని కావున ఓబీసీ జాబితాలోకి చేర్చుడానికి స్పీకర్ కేంద్ర బీసీ కమిషనర్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కి నివేదించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభ్యర్థించిన విషయం తెలిసిందే, నియోజకవర్గంలోని వక్కాలిగులకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల వక్కలిగా సాధికార కన్వీనర్ వివిం పాండురంగప్ప హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధికై పోరాడుదాం

### ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119వ జయంతి .. . డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..

**బద్వేల్, సెప్టెంబర్ 28:**
దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ అని ఆయన స్ఫూర్తితో యువత ఉద్యోగ ఉపాధి కోసం పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ అన్నారు. ఈ బద్వేల్ పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నందు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ యోధుడు షాహిద్ భగత్ సింగ్ అని నేటి యువత స్ఫూర్తి ప్రదాత అన్నారు . భగత్ సింగ్ చిన్నతనం నుండి స్వతంత్ర పట్టిమ ఆకాంక్ష ఎక్కువ అని స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేవాడు అన్నారు. జలియన్ వాలాబాగ్ ఉదంతం ఆయన జీవిత చరిత్రని మార్చేసింది రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సైతం గడగడలాడించినటువంటి వీరుడు భగత్ సింగ్ అన్నారు. ఆయన అనునిత్యం స్వచ్ఛ స్వాతంత్రం కోసం పరితపించేవాడని మత సామరస్యాన్ని ఎక్కువ ప్రాధాన్యత నిచ్చేవాడు అన్నారు . ఆయన స్ఫూర్తితో విభజన హామీల సాధన కోసం ఉద్యోగ ఉపాధి హక్కుల కోసం యువత పోరుబాట పట్టాలని అన్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖలలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టడం లేదన్నారు కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను మరిచిందని ఏపీకి టోపీ పెట్టిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీసి హక్కుకు సాధించడంలో విఫలం చెందిందన్నారు. ఏపీ అంటే కేవలం అమరావతి పోలవరం కాదని వెనకబడిన రాయలసీమలో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభానికి చర్యలు చేపట్టాలన్నారు.
ఉక్కు పరిశ్రమ శిలాఫలకాలు కార్యక్రమం అవుతుంది తప్ప పుణ నిర్మాణానికి ఎక్కడ చర్యలు చేపడం లేదని ప్రభుత్వాలు మారుతున్న ఉక్కు పరిశ్రమ ముందుకు సాగలేదని అన్నారు. ఉక్కు పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని ఇతర రాష్ట్రాలకు దేశాలకు వలసలు పోవడం తగ్గుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ కే ఆదిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు ఎస్కే ఫయాజ్,శ్రీనివాసులు, మౌలాలి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

# ఘనంగా నాగుల ప్రతిష్ఠ

**రొళ్ల, సెప్టెంబర్ 28 :**
కర్ణాటక రాష్ట్రంలోని విదురాశ్వర్తం గ్రామంలో ఆదివారం నవరాత్రులలో భాగంగా లేపాక్షి మండలం చోళ సముద్రం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరిప్రసాద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నాగుల ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి నాగుల ప్రతిష్ట నిర్వహించడం జరిగిందని సర్వేజనా సుఖినోభవంతు అంటూ హరి ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి.నంజప్ప తెలుగు పండితులు గంగాధర్ ధనలక్ష్మి, ఇంజనీర్ ఆకాష్ వరుణ్ కౌశిక్, కృష్ణ కార్తీక్ తదితరులు పాల్గొన్నారని హరి ప్రసాద్ తెలిపారు. తన తల్లి స్వర్గీయ లక్ష్మీదేవమ్మ ఆశీస్సులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు హరిప్రసాద్ తెలిపారు.



విదురాశ్వర్తంలో నాగుల ప్రతిష్ట చేయిస్తున్న హరి ప్రసాద్ కుటుంబ సభ్యులు



నాగుల విగ్రహాలను ప్రతిష్టించిన దృశ్యం. పూజలు నిర్వహిస్తున్న హరి ప్రసాద్

## స్మార్ట్ కార్డుల పంపిణీ

### టౌన్ టిడిపి అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ ..

**కౌతాళం, సెప్టెంబర్ 28:**
స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా చౌక దుకాణాల్లో సరుకులు సులభతరంగా తీసుకోవచ్చని కౌతాళం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులు తిక్క రెడ్డి ఆదేశాల మేరకు స్మార్ట్ కార్డును పంపిణ చేస్తున్నామన్నారు. రేషన్ పంపిణీలో అనేక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా స్మార్ట్ కార్డులు అందజేస్తున్నారన్నారు. ఇప్పటివరకు వేలిముద్రలు పడక రేషన్ సరుకులు తీసుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు వేలిముద్రలు పడకపోయినా స్మార్ట్ కార్డును స్కాన్ చేసి సరుకులు తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి , నాయకులు రహిమాన్, మంజునాథ్, సిద్దు, చిరంజీవి చౌదరి, సోమన్న, రాజబాబు, రఘురాం, పూగి నాగప్ప, గిడ్డయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి, టిడిపి టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్‌ని సన్మానించిన దృశ్యం



స్మార్ట్ కార్డులు అందజేస్తున్న తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి, టిడిపి టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్



రామచంద్ర నగర్ బాబా మందిరంలో అమ్మవారు

## మహా చండీదేవిగా భక్తులకు సాక్షాత్కరించిన దేవి

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 28:**
నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనంతపురం పట్టణంలోని రామచంద్రనగర్ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఆదివారం మహా చండి దేవిగా భక్తులకు సాక్షాత్కరించారు. వేముల టెలిఫోన్ భావన వద్ద ఉన్న బాబా మందిరంలో అమ్మవారు భక్తులను కరుణించారు.



వేమన టెలిఫోన్ భవన్ వద్ద వున్న బాబా మందిరంలో అమ్మవారు

# దాసాలమ్మకు ఆకేపాటి ప్రత్యేక పూజలు

### ఆహ్వానించిన తొగురుపేట ప్రజలు ..

**నందలూరు: సెప్టెంబర్ 28:**
మండల సమీపంలోని తోగూరుపేట గ్రామం నందు శ్రీ దాసాలమ్మ గ్రామ దేవత అమ్మవారి వార్షికోత్సవ ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటీ అమర్ నాథ్ రెడ్డి కి స్థానిక ప్రజలు ఘనంగా ఆహ్వానించి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఆకేపాటి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు జొన్న వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ రవీంద్ర రెడ్డి,సంతోష్,భాస్కర్ రెడ్డి, పల్లె గ్రీస్మంత రెడ్డి, నరసయ్య, గుండు మల్లికార్జున రెడ్డి, ముమ్మడి శెట్టి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



దాసాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి



ఎమ్మెల్యే ఆకేపాటిని ఆహ్వానిస్తున్న ప్రజలు

# ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

**నందలూరు సెప్టెంబర్ 29 :**
మండలంలోని నందలూరు అరుంధతి వాడలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఆదివారం ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజగోపాల్ రెడ్డి విచ్చేశారు. ఎన్ఎస్ఎస్ కార్యకర్తల పని తీరు ప్రశంసించి ఇద్దరు ఉత్తమ కార్య కర్తలకు నగదు బహుమతి అందించారు. సమాజ సేవలో ఎన్ ఎస్ ఎస్ కార్య కర్తలు ముందుంటారని, వారు జీవన నైపుణ్యాలు, విలువలు పెంపొందించుకొంటారని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ పి. వో. డా. నీలవేణి మాట్లాడుతూ సమాజం నుండి కార్య కర్తలు చాలా నేర్చుకొంటారని , విద్యలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అంతర్భాగమని తెలిపారు. అనంతరం క్యాంపులో పాల్గొన్న కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్ట్స్ కాలేజ్ అధ్యాపకురాలు కల్పన, మరియు రమేష్, శివశంకర్, నాగరాజ రాజమ్మ స్థానికులు పాల్గొన్నారు. ఓటు విలువ గురించి, ఓటర్లను చైతన్య పరిచేలా ర్యాలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి



సర్టిఫికెట్స్ అందుకున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు




# చిరంజీవి ఎమోషనల్



నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 39 మంది మృతి చెందిన విషయం తెలిసిసిన చిరంజీవి ఎమోషన్ అయ్యారు. తమిళనాడు కరూర్‌లో జరిగిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో కొందరు చనిపోగా, చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం మీద మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. ఈ మేరకు చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ 'తమిళనాడులోని కరూర్‌లో జరిగిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట చాలా విషాదకరం, ఈ విషయం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ భరించలేని నష్టాన్ని అనుభవిస్తున్న కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానన్నారు. ఈ క్లిష్ట సమయంలో వారికి బలం చేకూరాలని కోరుకుంటున్నానన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఓం శాంతి' అంటూ పేర్కొన్నారు.ఇదే విషయం పై పార్టీ నాయకుడు విజయ్ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 'నా హృదయం ముక్కలైంది. నేను భరించలేని బాధ, దుఃఖంలో ఉన్నాను. ఆ బాధ పదాల్లో వర్ణించలేనిది. కరూర్‌లో ప్రాణాలు కోల్పోయిన నా ప్రియమైన సోదరులు, సోదరీమణుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు. ఇదే విషయం పై పార్టీ నాయకుడు విజయ్ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 'నా హృదయం ముక్కలైంది. నేను భరించలేని బాధ, దుఃఖంలో ఉన్నాను. ఆ బాధ పదాల్లో వర్ణించలేనిది. కరూర్‌లో ప్రాణాలు కోల్పోయిన నా ప్రియమైన సోదరులు, సోదరీమణుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు.

# నవీన్ పొలిశెట్టి.. అనగనగా ఒకరాజు

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ-మ్ షేర్ చేసింది. నటీ-నటు-లిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు-గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్,
ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్ధం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీ-జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్ లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటాపోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో



వైరల్ గా మారింది. నవీన్ అద్భుతమైన కామెడీ -టైమింగ్ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీ-జర్ నిలిచింది. కేవలం ఒక నిమిషం కంటే ఎక్కువ నిడివితో రూపొందిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం, కమర్షియల్ పంచ్‌లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది. టీ-జర్ చూసిన ప్రతి ఒక్కరూ నవీన్ ఖాతాలో మరో ఘన విజయం ఖాయమని ప్రశంసలు కురిపిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.


# శరవేగంగా లెనిన్ చిత్రీకరణ

అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే
షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.



# వరాహరూపం పాటను మించే బ్రహ్మకలశ

రిషబ్‌శెట్టి నటించి దర్శకత్వంలో రూపొందిన 'కాంతార' చిత్రంలోని 'వరాహరూపం' పాట ఎంతటి ఆదరణను సొంతం చేసుకుందో తెలిసిందే! ఇప్పుడు ఆ సినిమాకు ప్రీక్వెల్ గా తెరకెక్కిన 'కాంతార చాప్టర్ -1 నుంచి 'వరాహరూపం' పాటను గుర్తు చేసేలా మరో పాట సిద్ధమైంది. తాజాగా 'బ్రహ్మ కలశ' అంటూ సాగే ఆడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. అజనీష్ లోకనాథ్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించారు. అబ్బి వి ఆలపించారు. 'వరాహరూపం' థీమ్‌తో మొదలైన మ్యూజిక్ ఆద్యంతం అలరించింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా దసరా కానుకగా అక్టోబరు 2న విడుదల కానుంది.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.